# నవతరం

నేటితరం కోసం...

హైదరాబాద్ | సోమవారం, జనవరి 12, 2026 | సంపుటి:11 | సంచిక : 262 | పేజీలు: 8 | వెల : రూ.5




**ఇస్రో సరికొత్త ప్రయోగం**

శత్రువుల గుట్టు రట్టు చేసే అన్వేష ఉపగ్రహం

# పందెంకోడి రెడీ!



అమరావతి, జనవరి 11, నవతరం: భోగి మంటల సందడి కంటే ముందే గోదావరి జిల్లాలో పందెం కోళ్ళు రణ రంగానికి సై అంటున్నాయి, మును పెన్నడూ లేని విధంగా ఈసారి కోడి పందాల జోరు కొత్త పుంతలు తొక్కుతుం ది, గతంలో గ్రామీణ బరులకే పరిమితమైన ఈ క్రీడా ఇప్పుడు హైటెక్ హంగులు అందుకుంటుంది, పందాలను వీక్షంచేందుకు ఎల్ఈడి స్రీన్లు ఏర్పాటు చేయడమే కాకుండా లైవ్ స్ట్రీమింగ్, ఇచ్చేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేస్తున్నారు. పశ్చిమగోదావరి, ఏలూరు, కోనసీమ, కృష్ణా జిల్లాలతో పాటు ఈ ఏడాది ఎన్టీఆర్, బాపట్ల, కాకినాడ, అనకా పల్లి జిల్లాల్లోనూ బరులు రెడీ అవుతున్నాయి. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులే స్వయంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సంక్రాంతికి కోడి పందేల బరులు గతంతో పోలిస్తే భారీగా పెరిగాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో గతేడాది 150 నుంచి 200 బరులు ఏర్పాటైతే ఈసారి 450 వరకు సిద్ధమవుతున్నాయి. భీమవరం నుంచి తాడేపల్లిగూడెం వెళ్లే మార్గంలో 14 కిలోమీటర్ల పరిధిలోనే 18కి పైగా పెద్ద బరులున్నాయి. 5 నుంచి 10 ఎకరాల్లో బరులు, 2 నుంచి 3 ఎకరా ల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రధాన రహదారులకు సమీపం లోని తోటలు, లేఅవుట్లలో బరులు సిద్ధం చేస్తున్నారు. కోనసీమ జిల్లాలో ప్రతి మండలంలో చిన్నా, పెద్దా కలిపి ఐదారు బరులున్నా యి. అక్కడ బరులకు అనుమతులి ప్పించడం ప్రజాప్రతినిధుల ప్రతిష్ఠకు సంబంధించిన అంశంగా మారింది. జిల్లా మొత్తంలో ఈసారి 200 బరుల వరకు ఏర్పాటవుతున్నాయి. కోడిపందేలకు పెట్టింది పేరైన పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, ఉండి నియోజకవర్గాల పరిధిలో పదుల సంఖ్యలో బరులు సిద్ధమవుతున్నాయి. ఒకప్పుడు పందేలు నేలపైనే జరిగేవి. ఇప్పుడు పుంజుల కాళ్లకు గాయాలు కాకుండా సింథటిక్ బరులు ఏర్పాటు చేస్తున్నారు. ఒకేసారి 4 వేల నుంచి 5 వేల మంది కూర్చుని తిలకించేలా సిద్ధం చేస్తున్నారు. నిర్వాహకులు ప్రత్యేకంగా జారీ చేసిన టోకెన్లు ఉన్నవారినే లోపలికి అనుమతించనున్నారు. బయట ఉన్నవారు పోటీలను తిలకించేందుకు ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి వేళ కూడా పందేలు జరిగేలా ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేస్తు న్నారు. ప్రత్యేక అతిథులు సేద తీరేందుకు కారవాన్‌లు ఉంచుతున్నారు. జనాన్ని నియంత్రించేందుకు బౌన్సర్లను పెడుతున్నారు. ఎవరినీ సెల్‌ఫోన్లతో లోప లికి తీసుకెళ్లనీయ కుండా ప్రవేశ ద్వారం వద్దే డిపాజిట్ చేయించుకుంటారు. పందేల్ని తిలకించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల తో పాటు, కర్ణాటకలోని బళ్లారి, గుల్బర్గా, తమిళ నాడులోని కొన్ని ప్రాంతాల నుంచి భారీగా తరలిరానున్నారు.



# యుద్ధ మేఘాలు?

- ట్రంప్ హింట్‌తో ఇజ్రాయిల్ హైఅలర్ట్..సమావేశమైన ఇరాన్ పార్లమెంట్
- దాడి చేస్తే లక్ష్యంగా చేసుకుంటాం .. అమెరికా, ఇజ్రాయిల్‌కు ఇరాన్ హెచ్చరిక
- మధ్యప్రాచ్యంలో మళ్లీ యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయా? అన్న ఆందోళనలు
- ట్రంప్ చేసిన సోషల్ మీడియా పోస్ట్, ఇజ్రాయిల్ ప్రకటించిన అత్యున్నత భద్రతా అలర్ట్,
- ఇరాన్ పార్లమెంట్ అత్యవసర సమావేశం
- ఈ పరిణామాలన్నీ ఈ ప్రాంతంలో ఉద్రిక్త దిశలోకి వెళుతున్నట్టు సంకేతాలు

## జమ్మూలోని అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో గాలింపు చర్యలు





## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి రూ.2.58 కోట్లు పోగొట్టుకున్న మాజీ ఐపీఎస్ జేడీ లక్ష్మనారాయణ భార్య

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పేరుతో మాజీ జేడీ లక్ష్మనారాయణ భార్య ఊర్మిళ నుండి రూ.2.58 కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్లు

తాము సూచించిన విధంగా పెట్టుబడులు పెడితే అతి తక్కువ సమయంలో అత్యధిక లాభాలు వస్తాయని ఊర్మిళ వాట్సప్‌కు మెసేజ్ పంపిన సైబర్ నేరగాళ్లు





## నివాళులర్పించిన యూపి సీఎం

లక్నో, నవతరం: ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లక్నోలోని అలీగంజ్‌లోని ఉత్తరప్రదేశ్ అదనపు అడ్వకేట్ జనరల్ వినోద్ షాహి నివాసానికి చేరుకుని, ఆయన దివంగత కుమారుడు జయంత్ షాహి భౌతికకాయానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి, హృదయపూర్వక నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి మృతుల కుటుంబ సభ్యులను కలుసుకుని, వారిని ఓదార్చారు, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.







## జలమండలి భూమిని కాపాడిన హైడ్రా

### రాంపూర్‌లో 4 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్

కీసర / హైదరాబాద్, నవతరం: మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కీసర మండలం రాంపల్లి విలేజ్ సర్వే నంబరు 388లో జలమండలికి (ఎవీఔూదీ)కి చెందిన 4.01 ఎకరాల భూమిని హైడ్రా కాపాడింది. జలమండలి అవసరాల మేరకు ఇక్కడ భూమిని కేటాయించగా.. దానిని స్వాధీనం చేసుకోవడంలో స్థానికులు ఇబ్బందులు పెట్టారు. ప్రహరీ నిర్మాణాన్ని అడ్డుకుని ఆటంకాలు సృష్టించగా.. హైడ్రా సహాయాన్ని జలమండలి కోరింది. సంబంధిత శాఖల అధికారులతో క్షేత్ర స్థాయిలో పరిశీలించి జలమండలికి ప్రభుత్వం కేటాయించినట్టు హైడ్రా నిర్ధారించుకుంది. శనివారం ఈ మేరకు 4.01 ఎకరాల జలమండలికి చెందిన భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసింది. జలమండలికి చెందిన భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది.



## మంత్రి కోమటిరెడ్డి పరిస్థితి చూస్తే జాలేస్తోంది: హరీశ్

# యుద్ధ మేఘాలు?

నవతరం న్యూఢిల్లీ : ఇరాన్ చుట్టూ సైనిక, దౌత్య స్థాయిలో కదలికలు పెరుగుతున్న నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం ఆందోళనతో పరిస్థితిని గమనిస్తోంది. ఇదే సమయంలో, ఇరాన్ లోపల ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు హింసాత్మక మలుపు తీసుకున్నాయి. పలు నగరాల్లో నిరసనకారులు, భద్రతా బలగాల మధ్య ఘర్షణలు చోటుచేసుకోగా, అరెస్టులు, ఆంక్షలు, కమ్యూనికేషన్ నియంత్రణలు పెరిగాయి. ఇప్పటికే కొనసాగుతున్న అంతర్జాతీయ ఒత్తిళ్లతో కలిసి, ఈ అంతర్గత అశాంతి దేశ భద్రతా స్థితిని మరింత సంక్లిష్టంగా మారుస్తోంది. ఈ సమాంతర పరిణామాలు యాదృచ్ఛికమా? లేక అమెరికా ప్రేరేపితమా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొంతమంది విశ్లేషకులు, ఇరాన్ లోపల ఉద్భవించిన అల్లర్లు పూర్తిగా స్వయంచాలకమైనవి కావని, అమెరికా ప్రేరేపితమైనవని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో.. హెచ్చరికల భాష, భద్రతా అలర్టు, అంతర్గత అస్థిరత, అత్యవసర పార్లమెంటు.. అన్నీ కలసి, మధ్యప్రాచ్యంలో మరో యుద్ధానికి దారితీయబోతున్నాయా అన్న అనుమానాలను మరింత బలపరుస్తున్నాయి. ఏ అర్ధరాత్రి ఏం జరుగుతుందోనన్న భయాందోళనలను రేకెత్తిస్తున్నాయి.

టెహరాన్ : అమెరికా నెక్ట్స్ టార్గెట్ ఇరాన్ అనే అనుమానాలు సర్వత్రావ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయిల్ గాజాపై దురాక్రమణకు దిగాక..వెనువెంటనే ఇరాన్‌పైనా విరుచుకుపడింది. అయితే ఇరాన్ దెబ్బకు చావు తప్పి కన్ను లోట్టపోయినట్టు ఇజ్రాయిల్..అమెరికా వెనక్కి తగ్గిన విషయం విదితమే. ఇపుడు ఇరాన్‌లో అయేతుల్లా ఖమేనీకి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల బూచి చూపించి..

ట్రంప్ దాడికి సన్నద్ధమవుతున్నట్టు సంకేతాలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన హింట్‌తో ఇజ్రాయిల్ హైఅలర్ట్ అయినట్టు లీకులు వస్తుండగా.. మరోవైపు ఇరాన్ పార్లమెంట్ కూడా సమావేశమైంది. దీంతో మధ్యప్రాచ్యదేశాల్లో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయన్న వాదన వినిపిస్తోంది.

### ఇరాన్‌లో హింసాత్మకంగా నిరసన

ఇరాన్‌లో కొనసాగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. దీని వెనుక అమెరికా హస్తం ఉందన్న ఆరోపణలు లేకపోలేదు. సందు చూసి దెబ్బ తీయటానికే ని ంచ్ ంచ న ల న ం ఉ ని గొల్పుతు న్నట్టు రాజకీయ పరిశీలకులు పేర్కొంటు న్నారు. ఇప్పటివరకు సుమారు 200 మంది చనిపోయారు.



### ఆజ్యంపోస్తున్న ట్రంప్ పోస్టు

ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ దారుణంగా పడిపోవడం, జీవన వ్యయాలు పెరగడం వంటి సమస్యలతో డిసెంబర్ 28 నుంచి ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారు. ఇంటర్నెట్ సేవలపై నిషేధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ట్రంప్.. ”ఇంతకుముందు ఎన్నడూ లేనివిధంగా ఇరాన్ స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తోంది. వారికి సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉంది” అని నిరసనకారులకు మద్దతుగా పోస్టు పెట్టి కలకలం రేపారు.

### ఇరాన్ అప్రమత్తం

అమెరికా అధ్యక్షుడు చేసిన పోస్టుపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. తమపై అమెరికా దాడి చేస్తే.. ఆ దేశంతో పాటు ఇజ్రాయిల్ తమ లక్ష్యాలుగా మారతాయని హెచ్చరించింది. ఈ పరిణామాల వేళ ఇజ్రాయిల్ ప్రభుత్వం కూడా ట్రంప్ అండ చూసుకుని అడుగులేస్తోంది. తాజా పరిణామాల వేళ ఇరాన్ పార్లమెంట్ ఆదివారం సమావేశమైంది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులపై చట్టసభ సభ్యులు చర్చించారు. ఈ క్రమంలోనే ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘెర్ ఖలీబఫ్ తాజాగా అమెరికా సైన్యానికి, ఇజ్రాయిల్‌కు హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా కనుక తమపై దాడికి తెగబడితే ఆ దేశానికి చెందిన సైన్యాన్ని, ఇజ్రాయిల్‌ను 'చట్టబద్ధ లక్ష్యాలు'గా చేసుకుంటామని తెలిపారు. 'అమెరికాకు మరణశాసనం' అంటూ పార్లమెంట్ సభ్యులు వేదిక వైపు దూసుకొచ్చిన సమయంలో ఆయన ఈ హెచ్చరిక చేశారు.

### ముప్పు కలుగుతుందని భావిస్తే చర్యలే : ఇరాన్

ఇరాన్ పార్లమెంట్ సమావేశాలను ప్రభుత్వ టీవీ ప్రత్యక్ష ప్రసారం చేసింది. నిరసనల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నందుకు పోలీసులు, పార్లమెంటరీ రివల్యూషనరీ గార్డులను స్పీకర్ అభినందించారు. 'ఆందోళనకారుల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తామన్న విషయం వారికి తెలియాలి. అరెస్టు చేసిన వారిని శిక్షస్తాం' అని ఆయన చెప్పారు. 'ఇరాన్‌పై దాడి చేస్తే ఆక్రమిత భూభాగమైన ఇజ్రాయిల్‌ను, అన్ని అమెరికా సైనిక కేంద్రాలు, స్థావరాలు, నౌకలను చట్టబద్ధ లక్ష్యాలుగా చేసుకుంటాం. చర్య తర్వాత స్పందించడం మాకు ఇష్టం లేదు. ముప్పు కలుగుతుందని భావిస్తే రంగంలోకి దిగుతాం' అని అన్నారు. కాగా నిరసన ప్రదర్శనలో పాల్గొనే వారిని దేవుని శత్రువులుగా చూస్తామని, వారికి మరణదండన విధిస్తామని ఇరాన్ అటార్నీ జనరల్ మహమ్మద్ మొవాహెదీ ఆజాద్ తెలిపారు. ఇరాన్ మద్దతు ఉన్న హమాస్ మిలిటెంట్లు 2023లో ఈ దేశంపై దాడులకు తెగబడ్డారు. అలాగే మరో గ్రూప్ హెజ్‌బొల్లాతోనూ పోరాడిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

# అసైన్డ్ భూములపై హక్కు.. అసైన్ కె పూర్తి హక్కులు

### అసైన్ భూమి కడు నిరుపేద ప్రజల చేతిలో ఆ భూమి ఉండాలి

నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా : తెలంగాణ రాష్ట్రంలో అసైండ్ భూముల పూర్తి హక్కులు అనేవి 1977 చట్ట ప్రకారం బదిలీ చేయబడవు కానీ ఇటీవల ప్రభుత్వం ఈ భూములను క్రమబద్ధీకరించడానికి మరియు లబ్ధిదారులకు పూర్తి హక్కులు కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అసెండు ల్యాండ్స్ ప్రోహిబిషన్ ఆఫ్ ట్రాన్స్ఫర్స్ యాక్టివ్ 1977 ప్రకారం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను అమ్మడం కానీ బదిలీ చేయడం లేదా రిజిస్టర్ చేయడం చట్ట విరుద్ధం, అసైన్డ్ భూమిని పొందిన వారు చనిపోతే వారి చట్టబద్ధతమైన వారసులకు మాత్రమే ఆ భూమి సంక్రమిస్తుంది ఇతరులకు ఎవరికైనా ఆ భూమిపై హక్కు ఉండదు. 2017 కటాఫ్ తేదీ సవాల్ చేస్తూ అసైన్డ్ భూములను అసలు లబ్ధిదారులకు తిరిగి అప్పగించాలని తెలంగాణ హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన చరిత్ర ఉంది. తెలంగాణ ఆంధ్ర సెండ్ భూముల బదిలీ నిషేధ చట్టం 1977 ప్రకారం అసైన్డ్ భూములను ఎవరైనాను అమ్మరాదు ఎవరైనాను కొనరాదు ఆ చట్టనికి విరుద్ధమని హైకోర్టు తెలియపరచింది.




# నేడు డిల్లీకి వెళ్లనున్న టీవీకేపార్టీ అధ్యక్షులు విజయ్



### కరూర్ తొక్కిసలాట కేసులో సిబిఐ ముందు హాజరై వివరణ ఇవ్వనున్న విజయ్

### బీజేపీ చేతిలోఉన్న సీబీఐకి& సెన్సార్ బోర్డుకి భయపడని ఒకే ఒక దమ్మున్న సౌత్ ఇండియా పొలిటికల్ మాస్ లీడర్ విజయ్.!

### బిజెపితో పొత్తు లేదు బిజెపి కి భయపడేది లేదు....!


నవతరం: చెన్నై: (ఆంధ్ర ప్రతినిధి): కేంద్రంలో బిజెపి ఉందా లేక కాంగ్రెస్ ఉందా మరి ఇతర పార్టీ ఉందా అన్నది ముఖ్యముకానే కాదు ఇది ప్రజాస్వామ్యం ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వాలు రాజ్యాంగ సూత్రాలకు అనుగుణముగా పాలించాలి పక్షపాతరహితముగా కులమత రాజకీయాలకుఅతీతంగా వ్యవస్థలనుస్వేచ్ఛగారాజకీయ జోక్యం లేకుండా వాటి బాధ్యతలను విధులను నిర్వర్తించాలి కానీ ఆవిధానాలు నేడుఅమలులోలేవు. అయినప్పటికీ ప్రజాస్వామ్య పౌరుడు గా బాధ్యత కలిగిన వ్యక్తిగా నేను తప్పు చేయకపోయినా సిబిఐముందు హాజరకువెనకాడేదిగాని వాళ్లకు పక్షానికి భయపడేది గాని లేదని టీవీకె జాతీయఅధ్యక్షులు విజయ్ తెలియజేసినట్లు ఆయనఆంధ్రరాష్ట్ర నాయకులు,ప్రతినిధి పసుపులేటి సందీప్ రాయల్ ఒక పత్రిక ప్రకటనలోతెలియజేశారు. వేచి చూడాలి టీవీ కే జాతీయ అధ్యక్షులు మాస్ లీడర్ విజయ్ భవిష్యత్తు రాజకీయ నిర్ణయాలు.

# ఇస్రో సరికొత్త ప్రయోగం

## శత్రువుల

## గుట్టు రట్టు చేసే అన్వేష ఉపగ్రహం

నవతరం బ్యూరో చీఫ్ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2026లో సరికొత్త ప్రయోగంతో సరికొత్త ప్రస్థానాన్ని ప్రారంభించబోతోంది. జనవరి 12వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ–సీ62 రాకెట్ ద్వారా 'అన్వేష' (ఈ ఓ ఎస్ – ఎన్1) అనే సూపర్ పవర్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రయోగించనుంది. ఇది శత్రువుల గుట్టు రట్టు చేసే హైపర్‌స్పెక్ట్రల్ కన్నుగా పనిచేస్తుంది. డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన ఈ ఉపగ్రహం భారత సైన్యానికి కొత్త బలాన్ని చేకూర్చనుంది.



# సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి రూ.2.58 కోట్లు పోగొట్టుకున్న మాజీ ఐపీఎస్ జేడీ లక్ష్మనారాయణ భార్య

స్టాక్ మార్కెట్ ప్రాఫిట్ గైడ్ ఎక్ఛేంజ్ 20 అనే వాట్సాప్ గ్రూప్‌లో చేరిన ఊర్మిళ. ఊర్మిళకు ట్రేడింగ్‌పై అవగాహన లేకపోవడంతో, మాయ మాటలు చెప్పి కొన్ని స్క్రీన్ షాట్లు పంపి తాను చెప్పిన విధంగా పెడితే 500% లాభాలు వస్తాయని నమ్మించిన దినేష్ సింగ్ అనే వ్యక్తి దినేష్ సింగ్ మెసేజ్‌స్ను బలపరుస్తూ తనకు నిజంగానే లాభాలు వచ్చాయని గ్రూప్‌లో స్క్రీన్ షాట్లు పెట్టిన వాళ్ళ ముఠాలోని సభ్యురాలు ప్రియసఖి దీంతో వీళ్ల మాయ మాటలు నమ్మి యాపిల్ యాప్ స్టోర్ నుండి వీజఖ×జ్ జవీ అనే అప్లికేషన్‌ను డౌన్లోడ్ చేసుకొని.. డిసెంబర్ 24 నుండి జనవరి 5 మధ్యలో రూ. 2.58 కోట్లు బదిలీ చేసిన ఊర్మిళ ఇందుకోసం తన వద్ద ఉన్న బంగారంతో పాటు, భర్త లక్ష్మనారాయణ దగ్గర ఉన్న బంగారం కూడా తనఖా యాప్‌లో లాభాలు కనిపించినా విత్ డ్రా ఆప్షన్ కనిపించకపోవడంతో మోసపోయామని గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు సైబర్ నేరగాళ్లు మ్యూల్ ఖాతాలకు డబ్బులు పంపించారని, వాటిని గుర్తించే పనిలో ఉన్నామని తెలిపిన పోలీసులు

# జమ్మూలోని అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో గాలింపు చర్యలు

జమ్మూ, జనవరి 11 (నవతరం): ఇక్కడ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోని కనాచక్ ప్రాంతంలో నిఘా సంస్థలు ఒక శాటిలైట్ ఫోన్ సంభాషణను గుర్తించిన తర్వాత, ఆదివారం భద్రతా బలగాలు భారీ గాలింపు చర్యలు ప్రారంభించాయని అధికారులు తెలిపారు. ఉగ్రవాదులుగా అనుమానిస్తున్న వారి సంభాషణను థురయా శాటిలైట్ పరికరం నుండి గుర్తించారని, దీంతో జమ్మూ కాశ్మీర్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్, సరిహద్దు భద్రతా దళం, కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం మరియు సైన్యం సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయని అధికారులు చెప్పారు. జమ్మూ శివార్లలో ఉన్న కనాచక్, అంతర్జాతీయ సరిహద్దు నుండి కేవలం ఒక కిలోమీటరు దూరంలో ఉంది మరియు గతంలో ఉగ్రవాదులు సరిహద్దు దాటి చొరబడటానికి ఈ మార్గాన్ని ఉపయోగించారు. మొత్తం ప్రాంతాన్ని దిగ్బంధించి, భారీ గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో కార్యకలాపాలు సాగిస్తున్నట్లు భావిస్తున్న దాదాపు మూడు డజన్ల మంది ఉగ్రవాదులను పట్టుకుని, ఏరివేసేందుకు భద్రతా బలగాలు జమ్మూ వ్యాప్తంగా, ఎత్తైన ప్రాంతాలతో సహా, గాలింపు మరియు దిగ్బంధన కార్యకలాపాలను ముమ్మరం చేశాయని వారు చెప్పారు. రాబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడటానికి భద్రతా సంస్థలు తీసుకున్న చర్యలలో ఈ ముమ్మర కార్యకలాపాలు కూడా భాగమని అధికారులు తెలిపారు.

### యువతకి పెద్ద పీట వేస్తున్న టీవీకేపార్టీ అధ్యక్షుడు విజయ్

#### సామాన్య మహిళకి టీవీకే జాతీయ మీడియా అధికార ప్రతినిధిగా అవకాశం



నవతరం: విశాఖపట్నం :(మధురై ) సామాన్య కలల ఖనిజాలతో కూడిన యువనాయకత్వానికి కి టీవీకేపార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధిగా ప్రకటించిన విజయ్. మధురైకి చెందిన తేన్మొళిప్రసన్న అనే యువతి లోని రాజకీయ పరిపూర్ణతని గుర్తుచేసిన విజయ్. ఎవ్వరు ఊహించని విధంగ నేషనల్ మీడియా అధికార ప్రతినిధిగాఎంపిక చేసారురాబోయె అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా యువతకి పెద్దపీట వేయ బోతున్నాడు అనేదానికి ఈనియమకం ఒక ఉధహారణ అని రాజకీయ పరిశీలకులు అభిప్రా యపడుతున్నారు. వేచి చూడాలి టీవీ కే అధ్యక్షలు విజయ్ భవిష్యత్ రాజకీయ నిర్ణయాలు. ఆశిద్దాం రాజకీయాలలో మౌలికమైన మార్పులను తీసుకొచ్చి నవశకానికినాంది పలుకు తారని.

# మంత్రి కోమటిరెడ్డి పరిస్థితి చూస్తే జాలేస్తోంది: హరీశ్

హైదరాబాద్ : తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిస్థితి చూస్తుంటే జాలే స్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా, ఉంటే ఎవరి నియంత్రణలో ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. ఒక శాఖకు మంత్రిగా ఉన్న వ్యక్తికి తెలియకుండానే ఆ శాఖలో కీలక నిర్ణయాలు జరిగిపోవడం, జీవోలు విడుదల కావడం దారుణమని విమర్శించారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు జీవో బయటకు వస్తే, ఆ శాఖ మంత్రి అయిన కోమటిరెడ్డి 'నాకు తెలియదు, నా దగ్గరికి ఫైల్ రాలేదు' అని నిస్సహాయత వ్యక్తం చేయడం ప్రభుత్వంలో పాలన ఏ స్థాయిలో ఉందో చెబుతోందన్నారు. “శాఖ ఒకరిది, పెత్తనం మరొకరిది అన్నట్లుగా ఉంది. పలు శాఖలకు తానే మంత్రినని చెప్పుకొనే కోమటిరెడ్డి, ఇప్పుడు తన శాఖలో ఏం జరుగుతుందో తనకు సంబంధం లేదనడం విడ్డూరం. టికెట్ల రేట్ల పెంపు సీఎం నిర్ణయమేనని ఆయన చెప్పకనే చెబుతున్నారు. అంటే, సినిమా శాఖకు మంత్రి ఉన్నట్టా లేనట్టా?” అని హరీశ్ రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై హరీశ్ రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. “రేవంత్ రెడ్డి గారు, మీరు నడుపుతోంది సర్కారా లేక సర్కస్ కంపెనీనా?” అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షగా తాను సీఎంగా ఉన్నంతకాలం టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు ఉండవని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు రాత్రికి రాత్రే జీవోలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే మూడు సినిమాలకు అడ్డగోలుగా రేట్లు పెంచుతూ జీవోలు ఇచ్చారని, మరో సినిమాకు కూడా సిద్ధమవుతున్నారని ఆరోపించారు. సభను, ప్రజలను ఇంత నిస్సిగ్గుగా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వ తీరు మారకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం సినీ పరిశ్రమపై రాజకీయ కక్ష సాధిస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. “పాలకుడు పాలసీతో ఉండాలి కానీ, పగతో ఉండకూడదు. వచ్చేది కేసీఆర్ ప్రభు త్వమే అన్నందుకు ఒక హీరో సినిమాపై కక్షగడతారు. మీ పేరు మరిచినందుకు మరో హీరోను జైలుకు పంపు తారు. ఇప్పుడు మీకు నచ్చిన వారికి రూ. 600 టికెట్ రేటుకు అనుమతి ఇస్తారా?” అని ప్రశ్నించారు. “గత పదేళ్లు కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సినిమా పరిశ్రమను కంటికి రెప్పలా కాపాడుకున్నాం. ఎక్కడా వివక్ష చూపలేదు. అందుకే ఇవాళ తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి ఎదిగింది. ప్రపంచం గర్వించేలా మన సినిమాలు తయారవుతున్నాయి. 50, 60 ఏళ్లుగా ఎంతోమంది కష్టపడి నిర్మించుకున్న ఈ పరిశ్రమ వాతా వరణాన్ని.. మీ అహంకారంతో, మీ పిచ్చి చేష్టలతో, మీ పగ ప్రతీకారాలతో, మీ చిల్లర రాజకీయాలతో నాశనం చేస్తున్నారు. ప్రభుత్వమంటే అందరినీ సమానంగా చూడాలి. ఒకరికి చుట్టం .. మరొకరికి శత్రుత్వం ఉండకూడదు. సినిమా వాళ్లను కూడా మీ రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటు. ఇది ప్రజా పాలన కాదు.. ఇది మీ పాపిష్టి పాలన కు పరాకాష్ఠ. మొన్న ఎన్నికల్లో ఓడిపోయి.. నేడు రాజ్యాంగేతర శక్తిగా ఎదిగి సినిమా టికెట్ల రేట్లను శాసిస్తున్న ఆ కనిపించని శక్తి ఎవరో? ఒక్కో సినిమాకు కమీషన్ల రూపంలో ఎన్ని కోట్లు వసూలు చేస్తున్నారో?.. ఆ వివరాలన్నీ త్వరలోనే బయటపెడతాం” అని అన్నారు. సినిమా టికెట్ల రేట్ల కమీషన్ల దందాపై గవర్నర్ తక్షణమే దృష్టి సారించి, సమగ్ర విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ పక్షన డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్ స్పష్టం చేశారు.

# యువతే దేశానికి శక్తి!

## 12న జాతీయ యువజన దినోత్సవం!



దేశానికి యువతను వెన్నెముకగా , జాతికి వారు తరగని ఆస్తిగా చెబుతుంటారు.....!.. యువత తమలోని అపర శక్తి యుక్తులను వెలికి తీసి, కాలానికి తగిన నైపుణ్యాలను పుణికి పుచ్చుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సుసాధ్యం అవుతుంది.....!.. అలాంటి విలువైన మానవ వనరులు దేశాన్ని ప్రగతి పథంలో పరుగులు తీయిస్తాయి.....!.. : నవతరం: సోంపేట: శరవేగంతో మారుతున్న ప్రపంచ పోకడల నేపథ్యంలో జాతి నిర్మాణంలో యువత కీలకపాత్ర పోషించాలి. యువతి యువకులను మేలైన మానవ వనరులుగా, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్ప స్ఫూర్తితో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రతి ఏటా జనవరి 12 న జాతీయ యువజన దినోత్సవం గా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. దేశ నిర్మాణానికి మూల స్తంభం లాంటి యువతరంలో స్ఫూర్తి నింపడానికి స్వామి వివేకానంద అనేక ఉత్తేజకర ప్రసంగాలు చేశారు. 'లేదు,కాదు అని ఎన్నటికీ అనకండి. మీలో అనంతమైన శక్తి ఉంది. మీరు సాధించలేని దంటూ ఏదీ లేదు' అని యువతను దిశా దశ నిర్దేశించారు. ఏ దేశం పురోగతి సాధించాలన్నా యువతను విజ్ఞానవంతులుగా, నిపుణులుగా తీర్చిదిద్దుకోవాలి. భారతదేశ యువతలో స్వామి వివేకానంద వాక్కులు ఎన్నటికీ స్ఫూర్తి నింపుతూనే ఉంటాయి.' మీరు బలహీనులమని భావిస్తే బలహీను లే అవుతారు. బలీయ శక్తులమని భావిస్తే బలీయ శక్తులుగానే ఎదుగుతారు. నిరంతర కృషితో ఉన్నత శిఖరాలకు ఎదగండి' అంటూ ఆయన ఉద్బోధించారు. ఆధునిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లను అధికమించి జీవితంలో ముందడుగు వేసేలా యువతరాన్ని చైతన్య పరచడమే యువజన దినోత్సవ లక్ష్యం. మానసిక ఒత్తిళ్లు.. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యలను 2030 కల్లా సాధించడానికి యువత పాత్రే కీలకం. ప్రపంచంలో యువ జనాభా అధికంగా ఉన్నది భారత్ లోనే. 2030 నాటికి మనదేశంలో 36.5 కోట్ల మంది 15-29 ఏళ్ల వయో వర్గంలో ఉంటారని అంచనా. ఈ నేపథ్యంలో సరైన చదువు,నైపుణ్యాలు,ఉద్యోగం, ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల దాదాపు సగం మంది యువతి యువకులు అనేక రకాల మానసిక ఒత్తిళ్లకు లోనవు తున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతుల్లో స్మార్ట్ ఫోన్ ఉంటుంది. ఇటీవల కాలంలో అంతర్జాలం వినియోగం భారీగా పెరిగింది. ఇంటర్నెట్ ను వినియోగిస్తున్న యువత మానసిక స్థితిపై సిపియన్స్ ల్యాబ్ సంస్థ ఒక అధ్యయనం జరిపింది. దాని ప్రకారం నిరుడు దేశీయంగా 51 శాతం మంది యువత మానసిక ఒత్తిళ్లకు గురైనట్లు పేర్కొంటుంది. ఈ మనో వ్యధ నుంచి యువతను బయటకు తేవాలి. యువజనుల ఆరోగ్యంతో పాటు నివాసం, ఆహారం, విద్య, పారిశుద్ధ్యం, పర్యావరణం, కుటుంబం, సమాజం పైన దృష్టి కేంద్రీకరించి వచ్చిన బాధ్యత పాలకవర్గాలపై ఉంది. యువతకు కళల తోపాటు రాజకీయాల్లోనూ ఉన్నత స్థానాలను అందుకునేలా మార్గదర్శనం చేయాల్సి ఉంది. నాయకత్వం అంటే ఏమిటో, వ్యక్తిగతంగా, సమాజ పరంగా దాని అవసరం ఎంత ఉందో యువతకు తెలియ చెప్పడం తక్షణావసరం. యువతను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగాలు ఇచ్చే వారిగా తీర్చిదిద్దడం విద్యా సంస్థ కర్తవ్యం. అది జరిగినప్పుడు మన యువత విదేశాలకు వలస వెళ్లవలసిన అగత్యం తప్పుతోంది. తల్లిదండ్రులు సైతం పిల్లలకు జాతి పట్ల తమ విధులు, బాధ్యతల గురించి బోధించాలి. నైతిక విలువలు నేర్పాలి. విజ్ఞాన నైపుణ్యాలను అలవర్చుకొని, జీవితంలో స్వశక్తితో రాణించేలా ప్రోత్సహించాలి. నవ సాంకేతిక యుగంలో విజయం సాధించాలన్న దీక్ష దక్షతులు, దృఢ సంకల్పం, అంకిత భావాలను యువతీ యువకులు పుణికి పుచ్చుకోవాలి. వారు పైకి ఎదగడానికి కావలసిన వాతావరణాన్ని ప్రభుత్వం, సమాజం సృష్టించాలి.



**డాక్టర్ ఎ. వి. రామకృష్ణ**
**సావిత్రి నర్సింగ్ హోమ్,**
**సోంపేట (శ్రీకాకుళం జిల్లా)**




## శీతాకాల సెలవులు జనవరి 14 వరకు పొడిగింపు

జమ్మూ, జనవరి 11 (నవతరం): జమ్మూ డివిజన్‌లోని వేసవి ప్రాంతాలలో శీతాకాల సెలవులను జనవరి 14, 2026 వరకు పొడిగించారు. విద్యాశాఖ మంత్రి ఆదేశాల మేరకు సెలవులను జనవరి 14 వరకు పొడిగించినట్లు ఒక సీనియర్ అధికారి తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మరియు ఇతర సంబంధిత అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. విద్యా సంస్థల పునఃప్రారంభానికి సంబంధించి ఏవైనా తదుపరి సూచనలు ఉంటే, వాటిని విడిగా జారీ చేయబడతాయన్నారు.





## వ్యాపారంలో నాణ్యత, శుభ్రత అవసరం

పటాన్చెరు, నవతరం: చంటీస్ చికెన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో నూతనంగా ప్రారంభమైన చంటీస్ చికెన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో – ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని, షాప్ యజమానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి వ్యాపారాలు ప్రాంత అభివృద్ధికి తోడ్పడడమే కాకుండా, ఉపాధి అవకాశాలను కూడా పెంచుతాయని తెలిపారు. వ్యాపారంలో నాణ్యత, శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించాలని యజమానికి సూచించారు. చంటీస్ చికెన్ షాప్ విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.




## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

గుమ్మడిదల మున్సిపాలిటీ నవతరం :- వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ రక్తదానాన్ని నీలోఫర్ హాస్పిటల్ లో ఉండే తల సేమియా వ్యాధి పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీల కొరకు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షరాలు గోదారి అంజి రెడ్డి, సినీ కళాకారుని కరాటే కళ్యాణి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు సరెడ్డిగారి బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూడుచింతల నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యువతి యువకులు కలిసి మొత్తం 37 పాల్గొని రక్తదానం చేశారు





## ఆలయ పరిధిలో నమాజ్... వ్యక్తి అరెస్ట్

అయోధ్య (యూపీ), జనవరి 10 (నవతరం): ఇక్కడ రామమందిర సముదాయంలో నమాజ్ చేయడానికి ప్రయత్నించాడనే ఆరోపణలతో అదుపులోకి తీసుకున్న ఒక కాశ్మీరీ వ్యక్తిని, అతను మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిపే వైద్య పత్రాలను అతని కుటుంబ సభ్యులు సమర్పించిన తర్వాత, ఆదివారం వారికి అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

జమ్మూ కాశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాకు చెందిన అహ్మద్ షేక్, ఆలయ ప్రాంగణంలో నమాజ్ చేయడానికి సిద్ధమవుతుండగా భద్రతా సిబ్బంది గమనించి శనివారం అతన్ని అదుపులోకి తీసుకున్నారు. షేక్ కుటుంబ సభ్యులు శనివారం సాయంత్రం అయోధ్యకు చేరుకుని, అతను మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నాడని పోలీసులకు తెలియజేశారని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (సిటీ) చక్రపాణి త్రిపాఠి తెలిపారు. వారు తమ వాదనకు మద్దతుగా వైద్య పత్రాలను కూడా సమర్పించారని, ఆ తర్వాత అతన్ని వారికి అప్పగించామని ఆ పోలీసు అధికారి చెప్పారు. షేక్ చర్యపై దర్యాప్తులో భాగంగా, అయోధ్యలో శాలువాలు అమ్ముతున్న కొంతమంది కాశ్మీరీ యువకులను కూడా విచారించినట్లు త్రిపాఠి తెలిపారు. "వారి వద్ద ఎలాంటి అభ్యంతరకర వస్తువులు లభించలేదు. వారి చిరునామాలను ధృవీకరించిన తర్వాత, వారి వస్తువులతో సహా వారిని విడుదల చేశారు." ఈ విషయంలో తదుపరి చర్యలు తీసుకోనప్పటికీ, భద్రతా సంస్థలు అప్రమత్తంగా ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారులు తెలిపారు.

## ఇలాంటి వాళ్ళని ఎన్కౌంటర్ చేయాలి



హైదరాబాద్, నవతరం: హిందూ దేవి దేవతలను అవమానిస్తూ, హిందూ దేవాలయాలపై దాడి కి పాల్పడుతున్న ఈ మతోన్మాదులను మతిలేనివారని వదలిపెట్టకూడదు, కఠినంగా శిక్షించాలి, లేకుంటే సామాజిక సామరస్యం దెబ్బతినే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనం, తమ ఓటు బ్యాంకును సంతృప్తిపరచడానికి హిందూ సమాజంపై, దేవి దేవతలపై దేవాలయాలపై మౌనం వహించి, దాడులకు పాల్పడుతున్నవారిని కాపాడడం వల్లనే ఇలాంటి మతోన్మాదులు రెచ్చిపోతున్నారన్నారు ఎన్. రాంచందర్ రావు, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.


**ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్**

Plot No. 174 to 176, phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally,
Hyderabad - 500 051. 9391221697

**చదువుకునే పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం**

బి. యన్. రెడ్డి నగర్ ఫేజ్ - 1 ఐకాం ఎదురుగా చర్లపల్లిలో 1996 సం॥లో "ద హోంఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్" అనే విద్యార్థుల వసతి గృహము స్థాపించబడినది. ఈ సంస్థ నగరంలోని దాతల సహకారంతో నడుపబడుచున్నది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే బాగా చదువగలిగి ఉండి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేసేవారిని కూలీలుగా కార్మికులుగా మారకుండా సమాజానికి పనికివచ్చే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని. గ్రామీణ పేద విద్యార్థులకు హైదరాబాద్ నగరంలో ఉండి చదువగలిగే ఆర్థిక స్తోమత లేనివారికి వసతి, బోజనం, పుస్తకాలు, నోట్‌పుస్తకాలు. బస్‌పాస్ మరియు పరీక్షఫీజులు కూడా చెల్లించి వారి భావి జీవితము అత్యున్న తంగా ఉండేలా తీర్చిదిద్దాలని మా ఆశయం.

ఇందులో అడ్మిషన్ పొందగలిగే విద్యార్థులకు కులము. మతము పట్టింపులు ఏమీ ఉండవు. ఇందులో చదువుకోదలచిన విద్యార్థులకు నగరంలో ఏదైనా కళాశాలలో అడ్మిషన్ పొంది ఉండవలెను మంచి మార్కులు వచ్చిన అనాథ విద్యార్థులకు తల్లి లేదా తండ్రి లేనివారికి గ్రామీణ పేద విద్యార్థులకు మేనేజిమెట్ తరవున కళాశాల యాజమాన్యంతో సంప్రదించి వీలైతే ఏదైనా మంచి కళాశాలలో ఫ్రీ అడ్మిషన్ ఇప్పించుటకు మా వంతు కృషి చేయగలము.

ఈ సంస్థ స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఇందులో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అందరి మన్ననల్ని పొందుచున్నారు సుమారు 400 మంది గత 29 సం॥లలో ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు

ఇందులో అడ్మిషన్ కోరకై విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి (ఇంటర్ 1. 2. ఏదైనా డిగ్రీ ఫస్ట్ ఇయర్‌వారు) దరఖాస్తుకు అర్హులు గ్రామీణ అనాథ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది తల్లి లేదా తండ్రి లేని నిరుపేద విద్యార్థులు. పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. విద్యార్థులు తమ మార్కులకు సంబందించిన మెమా. అదే విధంగా బోనోఫైడ్ సర్టిఫికేట్స్ (ప్రస్తుతం చదువుతున్న కళాశాలకు సంబంధించినది), తల్లిదండ్రులు లేనిచో మరణ ధృవీకరణ పత్రము ఆదాయం సర్టిఫికేట్ (ఎం.ఆర్.ఓ. గారిచే ధృవీకరించబడినది అయి ఉండాలి). అన్ని సర్టిఫికేట్స్ యొక్కజిరాక్స్ కాఫీలను మరియు రెండు పాస్‌పోర్టుసైజు పోటోలను పోంత చిరునామా కలిగిన స్టాంపులు అంటించి కవరును పోస్టు ద్వారాగాని. ఇమెయిల్ ద్వారాగాని. వాట్సప్ (9391221697) ద్వారాగాని. స్వయంగా గాని పైన ఉన్న చిరునామాకు వెంటనే పంపించగలరు. పూర్తి వివరాలకుపైన నెంబర్లకు సంప్రదించగలరు.

అడ్మిషన్లు ప్రారంభమైనవి

అడ్రస్ కొరకు SCAN చేయండి

మనవి : కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులు చదువుకునే పదవతరగతిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులను ప్రోత్సహించి మా హోం కు పంపించగలరు.

గమనిక: ఈ వసతి కేవలం బాలురుకు మాత్రమే

Bittu Digitals Aler - 8919441120



**ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్ | THE HOME FOR ORPHAN STUDENTS**

Plot No. 174 to 176, Phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051.



పదవ తరగతి పై బడిన చదువుతున్న ఇంటర్మీడియట్/ఐ.టి.ఐ/ పాలిటిక్నిక్/ డిగ్రీ/ ఇంజనీరింగ్/ పారా మెడికల్ కోర్సులు/ పి.జి కోర్సులు.

A golden Opportunity for Orphaned and underprivileged students studying Intermediate, ITI, Polytechnic, Degree, Engineering, Paramedical, or PG Courses after completing 10th class.

హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న అనాథ/ పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం.

Students Studying in Government or Private Colleges in Hyderabad are Eligible.

మానవత్వం సహృదయం గల దాతల హార్థిక, ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించబడుచున్న సంస్థ. గత 30 సం॥లలో సుమారు 400 మంది విద్యార్థులు ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు.

With the support of kind-hearted and humanitarian donors, an organization is being run since last 30years about 400plus students studied and well setteled down happily in life.

బాలురకు మాత్రమే

ఉచిత వసతి, భోజనం, బస్‌పాస్, సౌకర్యాలతో


SCAN HERE For ADDRESS

ONLY FOR BOYS

Free Accommodation
Free Meals
Free Bus Pass
Other Essential Facilities.

అడ్మిషన్ల కొరకు పైన పేర్కొన్న అడ్రస్ లో సంప్రదించగలరు. | For Addmissions Please Contact the Address Mentioned Above

Cell: 9391221697






# విజేతలకు బహుమతులు అందజేసిన సొంటిరెడ్డి పున్నారెడ్డి







కుత్బుల్లాపూర్, నవతరం: గాజులరామారం డివిజన్ శ్రీ చిత్తారమ్మ దేవి నగర్ నందు కల శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ నందు శనివారం నాడు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సాక్ష మరియు శ్రీ ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో గత 13 సంవత్సరాలుగా నిర్విఘ్నం గా కొనసాగుతున్న ముగ్గుల పోటీల లో రంగు రంగుల హరివిల్లులు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచి ప్రేక్షకులను కనువిందు చేశాయి. ఈ కార్యక్రమానికి శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అధ్యక్షత వహించగా కూన శ్రీనివాస్ గౌడ్ మరియు సమీప కాలనీ ప్రెసిడెంట్స్ మరియు సెక్రటరీ లు హాజరయ్యారు. ఈ ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రదర్శ ను కనబరచిన ముగ్గురు మహిళలను విజేత లు గా ప్రకటించి వారికి పట్టుచీరలు బహుమతి గా అందించారు. ఈ సందర్భశీగా పున్నారెడ్డి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడమన బాధ్యత అని, దాన్ని గుర్తు చేసుకోవడం కోసమే ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నాం అని చెప్పారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతిఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## హెటిరో యూనిట్ 1 పరిశ్రమను మూసేసాం మూసేసవరకు పోరాడుతూనే ఉంటాం అంటున్న కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ..

# కేవిపిసి చిన్నపిల్లలతో సహా పెద్దల వరకు భారీ ర్యాలీ

గుమ్మడిదల మున్సిపాలిటీ నవతరం :-

"రిపోర్టులతో సరిపెడితే సరిపోదు.. హెటెరో యూనిట్–1ను వెంటనే మూసివేయాలి"

దోమడుగులో కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ (ఖవూజ) భారీ ర్యాలీ – ఎన్నికల బహిష్కరణకు పిలుపు

"కేవలం నివేదికలు ఇవ్వడం తోనే పీసీబీ బాధ్యత తీరిపోదు. 2013లో కూడా ఇలాంటి ఉత్తర్వులే ఇచ్చారు, కానీ కంపెనీ కాలుష్యం ఆపలేదు. ఇప్పుడు మాకు మాటలు వద్దు.. హెటెరో యూనిట్–1 మూసివేత కావాలి" అని దోమడుగు గ్రామ ప్రజలు గర్జించారు. కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ (ఖవూజ) ఆధ్వర్యంలో ఈరోజు గ్రామ పురవీధుల్లో నిర్వహించిన ర్యాలీలో నిన్నదించారు.

ర్యాలీలో నేతలు ఎండగట్టిన ముఖ్యాంశాలు:

వైఫల్యాల పుట్ట పీసీబీ: 2013లో పీసీబీ ఏ రకమైన ఆదేశాలు ఇచ్చిందో, ఇప్పుడు 2026లో కూడా అవే ఆదేశాలు ఇవ్వడం పీసీబీ చేతకానితనానికి నిదర్శనం. కంపెనీ కాలుష్యాన్ని వెదజల్లడం ఆపలేదు సరే కదా, అధికారులు రిపోర్టుల పేరుతో కంపెనీకి కాలయాపన చేసే అవకాశం ఇస్తున్నారని, 2013 లో నల్లకుంట చెరువు కాలుష్య నీటిని, మట్టిని ఎత్తి పోయాలని ఆర్డర్స్ ఇచ్చారు. ఇపుడు అదికూడా పి సి బి ఉత్తర్వుల్లో పేర్కొన లేదు. పాడైన చెరువు నీటిని, మట్టిని ఎవరు ఎత్తిపోయాలి, 12 ఏళ్లుగా విష వాయువులను వదిలి ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తే ఎవరు బాగు చేయాలి, పశువుల మరణానికి మూల్యం ఎవరు చెల్లించాలి, వీటన్నింటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని టీపీజెఏసీ జిల్లా అధ్యక్షులు వై. అశోక్ కుమార్ మండిపడ్డారు.

ఆరోగ్య విధ్వంసంపై మౌనమెందుకు?: దోమడుగులో గాలి, నీరు విషతుల్యం కావడం వల్ల మహిళలకు గర్భవిచ్ఛిన్నం కావడం, క్యాన్సర్ వ్యాధులు పెరగడం, చిన్న పిల్లలు రకరకాల అకాల వ్యాధుల బారిన పడటం అత్యంత దారుణమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. పశువులు చనిపోతున్నా, వ్యవసాయం పూర్తిగా నాశనమైనా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మా హక్కు – మా పోరాటం: "జీవించే హక్కులో భాగంగా మంచి గాలి, స్వచ్ఛమైన నీరు పొందడం మా ప్రాథమిక హక్కు. మా హక్కును కాలరాస్తున్న హెటెరో డ్రగ్స్ యూనిట్–1ను వెంటనే మూసివేయాలి" అని ప్రజలు నినదించారు.




మున్సిపల్ ఎన్నికల బహిష్కరణ: కాలుష్య సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొనబోమని, ఎన్నికలను పూర్తిస్థాయిలో బహిష్కరిస్తామని కమిటీ హెచ్చరించింది. "సమస్య తీర్చని ప్రజాప్రతినిధులు మా ఊరికి ఓట్ల కోసం రావొద్దు" అని గ్రామస్తులు స్పష్టం చేశారు.

టి పి జె ఏ సి, క్లయిమేట్ ఫ్రంట్ బాధ్యులు పాల్గొని ప్రత్యక్షంగా పాల్గొని వారి సంపూర్ణమద్దతును ప్రకటించారు.

**పాల్గొన్న ముఖ్య నేతలు:**

ఈ కార్యక్రమంలో టీపీ జెఏసీ జిల్లా అధ్యక్షులు వై. అశోక్ కుమార్, రాష్ట్ర కో–కన్వీనర్ కన్నెగంటి రవి, జిల్లా కన్వీనర్ శ్రీధర్ మహేంద్ర, చంద్రారెడ్డి, క్లయిమేట్ ఫ్రంట్ బాధ్యులు రుచిత్,అభిలాష్ మరియు దోమడుగు కాలుష్య వ్యతిరేక కమిటీ కన్వీనర్లు బాల్ రెడ్డి, మంగయ్య, శారదమ్మతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, ఉద్యమకారులు పాల్గొన్నారు. హెటెరో యూనిట్–1ను వెంటనే మూసివేసి ప్రజల ఆరోగ్యానికి, భూములకు న్యాయం చేయని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కమిటీ ప్రకటించింది. కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి కృష్ణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బాల కృష్ణ గౌడ్ రాజు రమేష్ శ్రీధర్ సత్తిరెడ్డి చందు సత్నారాయణ స్వేచ్ఛ రెడ్డి జయమ్మ అఖిల రెడ్డి శ్రీ లక్ష్మ దీపా ఆనంద్ రెడ్డి మహిపాల్ రెడ్డి కృష్ణ శంకరయ్య గోశీది వెంకటేశ్ యాది రెడ్డి యాదగిరి కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ (KVPC)

## ..చలిలో ఫుట్పాత్ పక్కన నిద్రిస్తున్న యాచకునిపై దుప్పటి కప్పుతున్న స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ ఉపసంచాలకులు వెంకట సుబ్బారావు,వరప్రసాద్ తదితరులు

**.. గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఫుట్పాత్ పై నిద్రిస్తున్న వ్యక్తిపై దుప్పటి కప్పుతున్న స్టేట్ ఆడి డిపార్ట్మెంట్ ఉపసంచాలకులు వెంకట సుబ్బారావు, వరప్రసాద్ తదితరులు**

**ప్రతి ఒక్కరు సాయం చేసే గుణం కలిగి ఉండాలి**





పెదకూరపాడు,జనవరి 11 ప్రతి వ్యక్తి మానవత్వంతో ఎదుటివారికి సహాయం చేయాలనే సంకల్పం ఉండాలని గజగజ ఒనికిస్తున్న చలి నుండి రక్షణకు దుప్పట్లు ఎంతో ఉపయోగపడతాయని స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ ఉపసంచాలకులు,రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ముఖ్య ఆర్థిక అధికారి కొర్లకుంట వెంకట సుబ్బారావు అన్నారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో చలితో నిర్భాగ్యులు,అనాధలు యాచకులు,సాధువులు వంటివారు ఎవరు ఇబ్బంది పడకూడదని శనివారం అర్ధరాత్రి తర్వాత గుంటూరు ప్రభుత్వ వైద్యశాల,రైల్వే స్టేషన్,మార్కెట్,నాజ్ సెంటర్,ఆర్టిసి బస్టాండ్ సెంటర్ల సమీపంలోని ఫుట్పాత్లపై కప్పుకునేందుకు దుప్పట్లు లేకుండా నిద్రిస్తున్న వారిపై దుప్పట్లు కప్పి,లేనివారికి దుప్పట్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం సీనియర్ ఆఫీస్ అసిస్టెంట్ బి వి ఎస్ వరప్రసాద్ మాట్లాడుతూ ఎటువంటి ఆధారం లేని వారికి దుప్పట్లు ఎంతో ఉపయోగకరమన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి ప్రతినిధులు దాసరి విజయ్ బెన్నిబాబు,సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు,చెన్నంశెట్టి బాజి,గుడిపూడి సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రేశంలో నూతనంగా ప్రారంభించిన రెగైన్ ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరువు నియోజకవర్గం నవతరం :- పటాన్చెరు నియోజకవర్గం, ఇంద్రేశం గ్రామ పరిధిలో నూతనంగా ప్రారంభించిన రెగైన్ ఫిజియోథెరపీ ఫర్ పెయిన్ అండ్ రీహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఫిజియోథెరపీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ గారు, శ్రీరాములు గారు, నాగరాజు యాదవ్ గారు, జగన్ గారు, మురళి గారు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో సంక్రాంతి వేడుకలు

బొల్లారం మున్సిపాలిటీ నవతరం :- శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ లో సంక్రాంతి వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. అన్ని తరగతుల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ కొత్వాల్ హరిక్రిష్ణా రెడ్డి మార్గదర్శకత్వంలో, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు మేనేజ్మెంట్ సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణ, రంగవల్లులు, చిత్రలేఖనం, రైతుల ప్రాముఖ్యతను చాటిచెప్పే నాటికలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. రైతు ప్రాధాన్యత, భారతీయ సంస్కృతి విలువలు విద్యార్థులకు తెలియజేయడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## వీకెండ్-స్పెషల్ డ్రంక్ & డ్రైవ్ 137 మందిపై కేసులు

హైదరాబాద్, నవతరం: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్లో భాగంగా మొత్తం 137 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 92 ద్విచక్ర వాహనదారులు, 05 ఆటోలు, 39 కార్లు, 01 హెవీ వెహికల్స్ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే -108 మంది 35 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 16 మంది 201 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 300 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 13 మంది 301 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 550 ఎంజీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గతవారం (05.01.2026--09.01.2026)లో మొత్తం 929 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 23 మందికి జరిమానా, జైలు శిక్ష, 33 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 873 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## హిందూ దేవుళ్ళకు అవమానం...

# పట్టుబడ్డ ముస్లీం యువకుడు



హైదరాబాద్, నవతరం: తెలంగాణలోని ఒక హిందూ ఆలయం ముందు మలవిసర్జన చేస్తూ ఒక ముస్లిం వ్యక్తి పట్టుబడ్డాడు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి హిందూయేతర సమాజానికి చెందిన యువకులు హిందూ స్థలాలను, ముఖ్యంగా హిందూ దేవతలకు అంకితం చేయబడిన శక్తి దేవాలయాలను అపవిత్రం చేయడం చాలా రెట్లు పెరిగింది. సఫిల్గూడ లోని కట్టమైసమ్మ ఆలయాన్ని అగౌరవపరిచే ఈ దైవదూషణ సంఘటన యాదృచ్ఛికం కాదు... ఇది ఒక నమూనాలో భాగం. సికింద్రాబాద్లోని ముత్యాలమ్మ ఆలయం నుండి ఇప్పుడు మైసమ్మ ఆలయం వరకు, ఇటువంటి అపవిత్రతలు పదే పదే జరుగుతున్నాయి ఎందుకంటే నేరస్థులకు ఒక విషయం తెలుసు... కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోదు. "కాంగ్రెస్ అంటే ముస్లిం, ముస్లిం అంటే కాంగ్రెసు అని చెప్పిన రేవంత్ రెడ్డి, ముస్లింల కోసం నివాస గృహాల మధ్య కబరీస్థాన్లను నిర్మించడానికి తొందరపడ్డాడు, కానీ హిందూ దేవాలయాలను అగౌరవపరిచినప్పుడు మౌనంగా ఉన్నాడు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

### బహుమతులు అందజేసిన మారబోయిన రవి యాదవ్





శేరిలింగంపల్లి, నవతరం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం, పాపిరెడ్డి కాలనీ పరిధిలోని ఆర్జీకే కాలనీలో మహిళలు నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆర్జీకే కాలనీ మహిళలు రామాదేవి, స్వరూప, అనిత, ఆశా మారుజులు ఉత్సాహంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ... సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని అన్నారు. ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతిలను రవి యాదవ్ స్వయంగా అందజేశారు. అదేవిధంగా, పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు సంక్రాంతి పండుగ కానుకలు కూడా అందజేసి, వారందరినీ హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమం పండుగ వాతావరణంతో పాటు మహిళల ఉత్సాహం, ఐక్యతను ప్రతిబింబిస్తూ ఆనందోత్సాహాలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సాయి నందన్ ముదిరాజ్, పవన్, రాంబాబు, శివాజీ, శ్రీకాంత్ యాదవ్, ఆర్.జమ్మయ్య, కృష్ణ ముదిరాజ్, తదితరాలు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో సైబర్ నెరగాళ్ల గుట్టురట్టు

**పోట్రు మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ ముఠా సైబర్ దోపిడీ రూ. 547.00 కోట్లు**

**అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్థులతో**

**జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్ల ద్వారా మోసం**

**తుంబూరుకు చెందిన మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

**24 మందిపై కేసు నమోదు, కేసులో మొత్తం 18 మంది అరెస్టు**

**క్షత్రస్థాయిలో కొనసాగుతున్న దర్యాప్తు. ఎవరిని ఉపేక్షంచేది లేదు**

**సైబర్ నేరగాళ్ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి**

**వియం బంజారా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**



నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా : సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా ఖమ్మం జిల్లా, సత్తుపల్లికి చెందిన పోట్రు మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ చౌదరి అండ్ ముఠా దోపిడీ చేసిన నగదు మొత్తం రూ. 547.00 కోట్లుగా ఖమ్మం జిల్లా పోలీసులు తేల్చారు. ఈ ముఠా సైబర్ దోపిడీకి సహకరించిన మొత్తం 18 మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పెనుబల్లి పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.

సీపీ సునీల్ దత్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గత నెల 24వ తేదీన సత్తుపల్లి మండలం తుంబూరుకు చెందిన మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపారు.నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన పేరుతో వలవిసిరి ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్, పోట్రు ప్రవీణ్, మేడ భానుప్రకాష్, మేడా సతీష్, మోరంపూడి చెన్నకేశవ అనే వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా రూ. 547.00 కోట్ల భారీ మొత్తాన్ని కొల్లగొట్టారని గుర్తించామన్నారు.

కేసు విచారణలో భాగంగా నిందితులైన ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్ ల కుటుంబ సభ్యుల, అనుచరుల బ్యాంక్ అకౌంట్లను పోలీసులు పరిశీలించగా దిగ్భ్రాంతి కలిగించే అంశాలు వెల్లడయ్యాయి. పోట్రు మనోజ్ కళ్యాణ్ బ్యాంకు ఖాతాలో రూ. 114.18 కోట్లు, అతని భార్య మేడా భానుప్రియకు చెందిన రెండు బ్యాంకు ఖాతాల్లో రూ. 45.62 కోట్లు, మనోజ్ కళ్యాణ్ బామ్మర్ది అయినటువంటి మేడా సతీష్ ఖాతాలో రూ. 135.48 కోట్లు, బొమ్మిడాల నాగలక్ష్మ ఖాతాలో రూ. 81.72 కోట్లు, కరీంనగర్ కు చెందిన తాటికొండ రాజు అనే వ్యక్తికి చెందిన నరసింహ కిరాణం అండ్ డెయిరీ ఖ్షాతాలో రూ. 92.54 కోట్లు, ఉడతనేని వికాస్ చౌదరి ఖాతాలో రూ. 80.41 కోట్ల చొప్పున లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. సత్తుపల్లి పరిసర గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువకులను ఉద్యోగాల కల్పన పేరుతో పిలిపించుకుని, వారికి ఉద్యోగం ఇచ్చి, వారితో ప్రముఖ బ్యాంకుల్లో ఖాతాను తెరిపించి, ఆయా అకౌంట్లలో క్రెడెన్షియల్స్ ను తీసుకుని నిందితులు కోట్ల రూపాయల సైబర్ క్రైమ్ నేరాల సొత్తును జమ చేయడానికి వినియోగించారు.

ఈ నేరస్తులు అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్థులతో జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ వాటి ద్వారా దేశంలోని పౌరులకు పెట్టుబడి, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, బెట్టింగ్, షేర్ మార్కెట్లో పెట్టుబడులు మరియు క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ పేరుతో మోసగించి, ఎవరైనా బాధితుడు వారి మాటలకు ఆకర్షించబడితే అతనిని వారి టెలిగ్రామ్ గ్రూపులలో సభ్యునిగా చేర్చి, తర్వాత వారికి మోసపూరిత లింకులు పంపి వారి అకౌంట్లో నుండి డబ్బులను ఖాళీ చేయడం జరుగుతుంది. వీరు మొదట సైబర్ క్రైమ్ ద్వారా వచ్చిన నేరపు సొత్తును, వీరి ఏజెంట్ల ద్వారా తెరిపించిన బ్యాంక్ అకౌంట్లోకి బదిలాయించేవారు. తర్వాత ఇట్టి సొమ్మును కొన్ని కరెంట్ ఎకౌంట్లోకి మార్చి, చివరగా తమ పర్సనల్ ఎకౌంట్లోకి అట్టి డబ్బులు చేర్చి, యూఎస్ డాలర్ మరియు క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చినట్టుగా తేలినది. ఇట్టి కేసు విచారణలో భాగంగా మొదట పోట్రు ప్రవీణ్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగినది. అలాగే నిందితుల బ్యాంక్ అకౌంట్లో సహాయంతో వారికి ఎకౌంట్లు ఇచ్చి సహకరించిన పలువురు వ్యక్తులను మరియు అకౌంట్స్ ను గుర్తించడం జరుగుతున్నది. క్షత్రస్థాయిలో కేసు దర్యాప్తు కొనసాగుతుందని నిందితులేవరిని ఉపేక్షంచేది లేదని చట్టపకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు. సైబర్ నేరగాళ్ళ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని అత్యాశకుపోయి కేసుల్లో ఇరుకోవద్దని సూచించారు.

ఈ సైబర్ నేరాల రాకెట్ లో నిందితులకు సహకరించినందుకుగాను సదాశివపాలెం, సీతారాంపురం, రామానగరం, తుమ్మూరు గ్రామాలకు చెందిన జుంజునూరి శివక్రిష్ణ, వడ్లమూడి నరేంద్ర, మల్లాది శివ, సాధు పవన సందీప్, సాదు సంధ్య, సాధు లేఖలను అరెస్ట్ చేశారు. అదేవిధంగా లింగపాలెం గ్రామానికి చెందిన జొన్నాదుల తిరుమల, కందుకూరి మణికంఠ, తన్నీరు మహేష్, గోళ్లమూడి నాగముఖేష్, కంచపోగు శ్రీనివాస్, రాయల అజయ్ కుమార్, రాయల గోపి, పల్లా గణేష్, రాయల గోపిచంద్, కందుకూరి జగదీష్, కరీంగనర్ కు చెందిన తాటికొండ రాజులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో పోట్రు ప్రవీణ్ ను ఇప్పటికే అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సీపీ సునీల్ దత్ వివరించారు.









రాంఛీ (ఝార?ండ్) లో జరిగిన హాకీ ఇండియా లీగ్ ఫైనల్ మ్యాచ్ లో అతిదిగా పాల్గొని టోర్నమెంట్ బెస్ట్ ప్లేయరగా నిలిచిన నవనీత్ సింగ్ పూల బోకే అందచేసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. విజేతగా నిలిచిన జట్టుకు కప్ అందచేసే కార్యక్రమంలో అంతర్జాతీయ, జాతీయ హాకీ ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు సామజిక కార్యకర్త కొండా విజయ్.

- నవతరం, శేరిలింగంపల్లి





## ఆర్.ఎన్.సి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిఖిరం

కూకట్పల్లి, నవతరం: వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్క్లేవ్ లో ఆర్.ఎన్.సి హాస్పిటల్ డాక్టర్ రమేష్ సౌజన్యంతో తేళ్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వడ్డేపల్లి ఎన్ క్లేవ్ కార్యదర్శి డాక్టర్ సంతోష్ కుమార్, పీఎస్ఆర్కే భగవాన్, కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తేళ్ల హరికృష్ణ మాట్లాడుతూ.. రోజువారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిని నివారించేందుకు తమ వంతు కృషిగా తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ మిత్ర మండలి గత ఆరు నెలలుగా హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ కాలనీ డివిజన్లో పలుచోట్ల బ్లడ్ డొనేషన్ క్యాంప్, హై టెస్టింగ్ క్యాంప్, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది ఐదవ క్యాంప్ నిర్వహిస్తున్న వైద్య శిబిరమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, జీఆర్బీఎస్, సీబీపీ, ఈసీజీ పరీక్షలతో పాటు డాక్టర్ కన్సల్టేషన్ మరియు ఉచిత మందులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మందికి పైగా కాలనీవాసులు పాల్గొని వైద్య సేవలను ఉపయోగించుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాస్పిటల్స్ సిబ్బందికి డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## వడ్డే ఓబన్న పోరాటం గొప్పది

### ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

### చిట్కుల్‌లో ఓబన్న చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన నీలం మధు

పటాన్చెరు, నవతరం: ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వడ్డే ఓబన్న సేవలు గొప్పవని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ నీలం మధు క్యాంపు కార్యాలయంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బాల్య మిత్రుడిగా ముఖ్య అనుచరుడిగా, సేనాధిపతిగా చిన్న, సన్నకారు రైతులను వేధిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబావుట ఎగురవేసిన మహనీయుడు వడ్డే ఓబన్న అన్నారు. నేటి తరం ఆ మహనియుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు మంజలి దస్తగిరి, అశోక్, కుప్పస్వామి, అభిరామ్, భీమయ్య, హనుమత్, మహేష్, ప్రవీణ్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### వరదరాజ స్వామిని దర్శించుకున్న నీలం మధు ముదిరాజ్

### స్వామివారికి ప్రత్యేక పూజలు.. ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, నవతరం: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత అలవడుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం గజ్వేల్ నియజకవర్గం మార్కుక్ మండలం వరదరాజు పురం గ్రామంలో వరదరాజ స్వామి ఆలయంలో జరుగుతున్న లక్ష్మ నారాయణ హావనం, లక్ష్మపుష్పార్చన కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు ఆంక్ష రెడ్డి గార్లతో కలిసి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ వరదరాజా స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిష్టయ్య, ఆలయ కమిటీ చైర్మన్ ప్రొద్దుటూరి గోపాలకృష్ణ, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కనకయ్య గౌడ్, నాయకులు విజయ్ మోహన్, నర్సింలు, రవి, భగవాన్, మల్లేష్, స్వామి, అర్జున్, శేఖర్, మధు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోసం... మోసం... మోసం... అంతామోసం

**బి.సి. ఐక్యవేదిక!**

## మోసపూరి తమైనహామీలు!
## మోసపూరితమైన చర్యలు, మోసపూరితమైన విధానాలతో ప్రజలను నిత్యం వంచనకు గురిచేయడం తగునా!



నవతరం: విజయవాడ:కులాలవారీగా,మతాలవారీగా ప్రజలను విడదీసి పాలించడం, ద్వంద్వనీతి, ద్వంద్వ విధానాలతో సమాజాన్ని తిరోగమనం వైపు నడిపిస్తూ, ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తూ, కేవలం ఓటు బ్యాంకే ప్రధానఎజెండాగా ముందుకువెళ్ళుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులునారా చంద్రబాబునాయుడు గారి వైఖరిని ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా గమనించాలని బి.సి. ఐక్యవేదిక పక్షన విజ్ఞప్తి చేస్తున్నాం.....!.. కేవలం వారి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడుకోవడం కోసం, తదుపరి వారి కుమారుడికి ఆ కుర్చీని అప్పగించడం కోసం చంద్రబాబునాయుడుగారు కులాలను, మతాలను ఓటు బ్యాంకు కోణంలో మాత్రమే ఉపయోగించు కొనుచున్నారు.....!.. వారసత్వ రాజకీయాలకు తెరలేపి,అదివారికుటిల రాజనీతి. ప్రజలారా గమనించండి....!..

ప్రత్యక్ష ఉదాహరణలు : ? 1995వ సం.రంలో గౌరవ హైకోర్టు సమర్థించిన కాపు రిజర్వేషన్ల జి.ఓ.నెం.30ను అమలు చేయకుండా తుంగలోకి తొక్కేసిన చంద్రబాబునాయుడుగారే సుమారు 20 సం.రంల తరువాత కాపు రిజర్వేషన్ల సమస్యను వారి రాజకీయ అవసరాలకోసం 2014ఎన్నికల సందర్భంగా మరలా వెలుగులోకి తీసుకొచ్చి అధికారంలోకి వచ్చిన ఆరుమాసాలలోపు కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి, ఎన్నికలమేనిఫెస్టోలో పెట్టి అత్యంతపగడ్బందీగా కాపులను వారు మోసం చేయడం జరిగింది. మెజార్టీ జనాభా కలిగిన కాపు కులాన్ని బీసీ చేస్తే వారి కుర్చీకే మోసం వస్తుందని అనుక్షణం వారిని ఉపయోగించుకుంటూ కుటిల రాజకీయాలతో వారికి దీర్ఘకాలంగా అన్యాయం చేస్తున్న బాబు.బీసీలను కాపులను పావులుగా వాడుకొని చివరకు వారి వ్యతిరేకత వస్తున్న తరుణంలో నటుడిగా ప్రజా ఆకర్షణ కలిగినముఖ్యంగా యువతలో ఉన్నటువంటి స్టార్ హీరో పవన్ కళ్యాణ్ ని కాపుల ఓట్లుకోసం ఎరచూపి ఆయన ద్వారా మరల అసాధ్యమైన హామీలన్నీ ఇచ్చి 2024లో కూటమి పేరుతో పదవి దక్కించుకుని నేడు ముఖ్యమంత్రిగ ఉన్నటువంటి బాబు,తుని కాపు ఉద్యమానికి చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన మోసపూరితమైన హామీయే బలమైన పునాది. దీన్ని ప్రజలంతా గమనించాలి...!..

ఛ2024 ఎన్నికలలో బి.సి.లకు స్థానిక సంస్థలలో 34% రిజర్వేషన్లని మోసపూరితమైన హామీ ఇచ్చి ఆ హామీ నుండి బి.సి.ల దృష్టిని మరల్చడానికి బి.సి. ఎట్రాసిటీ యాక్ట్ అంటూ సరికొత్త నాటకానికి తెరతీయడాన్ని ప్రజలంతా గమనించాలిచ

? బి.సి.లకు స్థానిక సంస్థలలో 34% రిజర్వేషన్లు సాధ్యమైనప్పుడు విద్య, ఉద్యోగాలలో 34% రిజర్వేషన్లు ఎందుకు సాధ్యం కాదు? ఎంతకాలం ఈ మోసం? ఎంతకాలం ఈ ద్వంద్వనీతి, ద్వంద్వ విధానాలు?

? బి.సి.లకు అసెంబ్లీ, లోక్‌సభ సీట్లలో 33% రిజర్వేషన్లు అని గౌరవ అసెంబ్లీలో తీర్మానం చేయించేసి, చేతులు దులిపేసుకుంటే సరిపోతుందా? కేంద్రప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న చంద్రబాబుగారు ఆ తీర్మానాన్ని గౌరవ పార్లమెంటులో చట్టంగా ఎందుకు చేయించలేకపోతున్నారు? ఇదేనా వారి చిత్తశుద్ధి? మొదటినుండి బిజెపితో పొత్తులో భాగంగా ఉంటూ ఈ రాష్ట్రానికి కేంద్రము ద్వారా సాధించిందేమిటి నేడు ఆంధ్ర రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని చఆంధ్రులహక్కు,విశాఖఉక్కుతెలుగు ప్రజల గుండెచవంటి విశాఖ ఉక్కును చిల్లరగా కారు చౌకగా అనుమయులకు దారాదత్తం చేయాలనుకుని ముందుకు సాగిపోతూ ఉంటే మీరు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. నేడు కేంద్రముమీ చేతిలో ఉందిమీసహాయం లేకుంటే కేంద్రంలో బిజెపికి పదవి గండం ఏర్పడుతుంది. మీకు ఇంత సువర్ణ అవకాశంకలిగి ఉన్నప్పటికీ ఎందుకు మీరు చేతులు ముడుచుకొని కూర్చుంటున్నారు ఏ ఒక్క దీర్ఘకాల రాష్ట్ర సమస్యను పరిష్కరించలేక ఎదుట వ్యక్తులు చేసిన అభివృద్ధిని వక్రీకరించుకుంటూ పేర్లు మార్చుకొని గ్లోబల్ ప్రచారం చేసుకోవడమేనా మీ బాధ్యత మీ ధర్మము మీ విధానము. అని వారు ఘాటుగా స్పందించారు.

బి.సి.లకు 50 సం.రంలు దాటితే వృద్ధాప్యపింఛను అని హామీ ఇచ్చారు. ఆ హామీని ఎప్పుడు అమలు చేస్తారు?

గత ప్రభుత్వాన్ని హిందూ ధర్మానికి వ్యతిరేకమైన ప్రభుత్వంగా విపరీతంగా ప్రచారంచేసి హిందువుల ఓట్లతో గెలిచిన చంద్రబాబునాయుడుగారు ప్రస్తుతం చేస్తున్నది ఏమిటి? ఇమామ్‌లకు, పాస్టర్లకు గౌరవ వేతనాలను వారు ఏ ప్రాతిపదికగా ఇస్తున్నారు? గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా ఏమిటి? గత ప్రభుత్వాన్ని హైందవ వ్యతిరేక ప్రభుత్వంగా ప్రచారంచేసి ఇప్పుడు చంద్రబాబునాయుడుగారే హైందవ వ్యతిరేక విధానాలకు పాల్పడుచున్నారు. దయచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబునాయుడు గారి వైఖరిని పరిశీలించండి.

భారత రాజ్యాంగ విరుద్ధమైన మత ప్రాతిపదిక ముస్లిం రిజర్వేషన్లను కాపాడతానని చంద్రబాబునాయుడు గారు ఏవిధంగా హామీ ఇస్తున్నారు? ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో వారు కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలతో వారు ముందుకు వెళుతూ బి.సి.లకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. వారి ప్రభుత్వ కాలంలో గౌరవ సుప్రీం కోర్టులో గత ప్రభుత్వాలు వేసిన అనేక ఎస్.ఎల్.పి.లను ఉపసంహరించుకున్నారు. కానీ రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్ల విషయంలో మాత్రం వారు కాంగ్రెస్ పార్టీ విధానాలను అనుసరిస్తూ సంబంధిత ఎస్.ఎల్.పి.ని నేటికీ కొనసాగిస్తున్నారు. ఎంతకాలం బి.సి.లను వారు ఈ విధంగా మోసం చేస్తారు? బి.సి. రిజర్వేషన్లలో బి.సి.లు పొందుచున్న శాతమెంత? ముస్లింలు పొందుచున్న శాతమెంత? మొత్తం 29% బి.సి. రిజర్వేషన్లలో ముస్లింలు బి.సి.లుగా పొందడానికి అర్హత గల శాతం 7о10о4=21 శాతం. కానీ బి.సి.లు పొందడానికి అర్హతవున్న శాతం 7о10о7=24% మాత్రమే. ఒక మెజారిటీ కులానికీ, ఒక మైనారిటీ మతంవారికి వ్యత్యాసం కేవలం 3% మాత్రమే. బి.సి.లకు చంద్రబాబునాయుడుగారు చేస్తున్న మోసాన్ని బి.సి.లంతా గమనించాలి.

పైన పేర్కొన్న విషయాలన్నింటినీ ప్రక్కదారి పట్టించడానికి మాత్రమే వారు బి.సి. ఎట్రాసిటీ యాక్ట్‌తో బి.సి.లను ప్రక్కదారి పట్టించడానికి కుటిల రాజనీతితో వ్యవహరిస్తున్నారు. ఈ ఎట్రాసిటీ యాక్ట్ ద్వారా బి.సి.లను తక్కిన సమాజానికి దూరంచేసి, బి.సి.లంటే మిగిలిన సమాజం భయభ్రాంతులకు గురైపోయే విధంగా చేసేసి బి.సి.లను శాశ్వతంగా రాజ్యాధికారానికి దూరం చేయడమే వారి ప్రధాన ఎజెండా. ఇటీవల తణుకులో జరిగిన కాపుల ఆత్మీయ సమావేశానికి బి.సి.వై. పార్టీ అధినేత శ్రీ బోడే రామచంద్ర యాదవ్ గారు హాజరు కావడం, అదేవిధంగా ఇటీవల విశాఖపట్నంలో జరిగిన చరంగానాడుచసమావేశానికి గౌరవ రాజ్యసభ సభ్యులు మరియు బి.సి.సంఘ జాతీయనాయకులైన శ్రీ ఆర్.కృష్ణయ్య గారు హాజరు కావడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన చంద్రబాబునాయుడుగారు బి.సి.లు, కాపులు, దళితులు కలసి రాజ్యాధికారసాధన దిశగా ముందుకు వెళ్ళుచున్నారనే అభద్రతా భావంతో తీసుకొస్తున్నదే బి.సి.ఎట్రాసిటీ యాక్ట్. చంద్రబాబు గారికి నిజంగా బి.సి.లపట్ల చిత్తశుద్ధి ఉంటే ఆంధ్రప్రదేశ్ ఏర్పడి సుమారు 70 సం?లు అయిప్పటికీ కూడా, అదేవిధంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చి సుమారు 78 సం?లు అయినప్పటికీ కూడా నేటికీ బి.సి.పట్ల కుల వివక్ష ఉందని అత్యంత సీనియర్ ముఖ్యమంత్రి మరియు అత్యంత సీనియర్ ప్రతిపక్షనాయకులైన సుదీర్ఘ అనుభవం కలిగిన చంద్రబాబుగారే బి.సి. ఎట్రాసిటీ యాక్ట్‌కి మొగ్గుచూపుతున్న తరుణంలో బి.సి. ఐక్యవేదిక పక్షన వారికి ఒక సూచన.

అయ్యా, చంద్రబాబు నాయుడుగారూ నమస్కారములు.ఈ రాష్ట్రాన్ని సుమారుగా ఆరున్నర దశాబ్దాల కాలం (65 సం?లు) కేవలం రెండు సామాజికవర్గాలవారు మాత్రమే పరిపాలించారు. సుమారుగా ఐదు దశాబ్దాల కాలం (50 సం?లు) కేవలం రెండు కుటుంబాలవారు మాత్రమే పరిపాలించారు. మీ మీ పాలనా కాలంలో కుల వివక్ష నేటికీ కొనసాగుచున్నదని మీరే అంగీకరిస్తున్న తరుణంలో దయచేసి మీరు మీ పాలనను ఇక చాలించి, మీ పార్టీలో ఉన్న అత్యంత సమర్థులైన బి.సి. సామాజికవర్గానికి చెందిన వారిని ముఖ్యమంత్రిగా చేసి, కులవివక్షను శాశ్వతంగా రూపుమాపే విధంగా చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని తమరిని కోరుచున్నాము. బి.సి.ఎట్రాసిటీ యాక్ట్‌వల్ల ఉపయోగంలేదు సార్. మీ కుర్చీ మాకిచ్చేయండి సార్.

ముగింపు : గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి బి.సి. ఐక్యవేదిక పక్షన నమస్కరించి చేయు విజ్ఞప్తి. సమాజాన్ని కులాలవారీగా, మతాలవారీగా విడదీసేసి "విభజించు-పాలించు" అనే సూత్రం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పరిపాలన చేయుచున్నారు. నిత్యం అప్పులతో ఆంధ్రప్రదేశ్‌ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తూ, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా ఓటుబ్యాంకే ఎజెండాగా పాలన కొనసాగిస్తూ, భవిష్యత్తులో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దయనీయమైన స్థితిలోకి ఆంధ్రప్రదేశ్‌ని నెట్టేస్తున్నారు. టి.డి.పి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వారు చేసిన అప్పు ఎంత? ఆ అప్పుని దేనికోసం ఖర్చుచేసారు? అనేదానిపై వారు సత్వరమే శ్వేతపత్రం ప్రకటించాలని బి.సి.ఐక్యవేదిక పక్షన డిమాండ్ చేస్తున్నాం. అదే విధంగా స్థానిక సంస్థలలో బి.సి.లకు 34% రిజర్వేషన్స్ హామీపైనా, అసెంబ్లీ, లోక్‌సభ సీట్లలో 33% రిజర్వేషన్స్ తీర్మానంపైనా, బి.సి.లకు 50 సం?లకే వృద్ధాప్యపింఛను హామీపైనా శ్వేతపత్రం ప్రకటించాలని మేము డిమాండ్ చేయుచున్నాము. అదేవిధంగా బి.సి.లకు స్థానిక సంస్థలలో 34% రిజర్వేషన్లు సాధ్యమైనప్పుడు విద్య, ఉద్యోగాలలో 34% శాతం రిజర్వేషన్లు ఎందుకు సాధ్యంకాదో శ్వేతపత్రం ద్వారా తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నాము. రాజ్యాంగ విరుద్ధమైన మత ప్రాతిపదిక ముస్లిం రిజర్వేషన్లకు అండగా నిలబడుతూ హిందూ బి.సి.లకు చంద్రబాబునాయుడుగారు చేస్తున్న అన్యాయంపై శ్వేపత్రం ప్రకటించాల్సిందిగా కోరుచున్నాం. పైన పేర్కొన్న ఈ విషయాలన్నింటినీ ప్రక్కదారి పట్టించడానికి, సమాజాన్ని పాయపాయలుగా విడదీసేయడానికి వారు ఎంచుకున్న మార్గమే బి.సి. ఎట్రాసిటీ యాక్ట్ అని ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం అంతా గమనించాలని మరియు పైన పేర్కొన్న మా డిమాండ్స్‌ను నెరవేర్చి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరుచున్నాము. అని ఒక ప్రకటనలో తెలియజేశారు.

**సామాజిక ఉద్యమాభివందనములతో**

**జంగాల సింగరయ్య యాదవ్, రాష్ట్ర చైర్మన్ సెల్ : 9948771499**




## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కోలన్ హన్మంత్‌రెడ్డి

కుత్బుల్లాపూర్ / సిద్ధిపేట, నవతరం: కొమురవెల్లి మల్లికార్జున స్వామి (మల్లన్న) ఆలయ కమిటీ చైర్మన్ నార్సింహా రెడ్డి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి లు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పార్కుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి
## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవతరం: జీడిమెట్ల డివిజన్ మహా నగర్ ఎస్టేట్స్ లో 8.74 లక్షల రూపాయలతో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్కుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించవచ్చని, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, అధ్యక్షులు నార్ల కంటి కుమార్, ఉపాధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, సంయుక్త కార్యదర్శి కె. కవికాజ్, ఈశ్వర్ రావు, భాస్కర్ నాయుడు, కోశాధికారి సింగం ధర్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాదగిరి, వెంకటేశ్వరరావు, కె.రాజు, సంక్షమ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కెపి.వినయ్, నార్ల కంటి శ్యామ్, ఆటో బలరాం, కుంట వేణు, కాలే గణేష్, శ్రీకాంత్, బాల మల్లేష్, విజయ హరీష్, రాజు యాదవ్, జయం చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాలు.. బరిలో దిగే 'పందెం కోళ్లు' ఎన్ని రకాలో తెలుసా?

నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా : పూల కోడిపుంజు శరీరంపై పూల మాదిరిగా వివిధ రంగుల ఈకలు ఉంటాయని చెబుతారు. పింగళ కోడిపుంజు తెలుపు రెక్కలతో పాటు అక్కడక్కడా నలుపు, గోధుమ రంగు ఈకలు కనిపిస్తాయి. నల్లబోర కోడిపుంజు ముదురు నల్లటి రంగుతో బలమైన శరీరాకృతిని కలిగి ఉంటుంది. ఎర్రపొడ కోడిపుంజుఎరుపు రంగు ఎక్కువగా ఉండి, ఈకలు పొడిగా మెరుస్తూ ఉంటాయి. ముంగిస కోడిపుంజు ముంగిస జంతువు రంగును తలపించే జూలు రంగు ఈకలతో ఉంటుంది. అబ్రాసు కోడిపుంజు లైట్ గోల్డెన్ కలర్‌లో మెరిసే ఈకలతో ఆకర్షణీయంగా ఉంటుంది. గేరువా కోడిపుంజు తెలుపు, లేత ఎరుపు రంగుల ఈకల మిశ్రమంతో ఉంటుంది.



**నవతరం :శ్రీకాకుళం... ఈరోజు గౌరవనీయులు మాజీ రెవెన్యూ మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావు గారిని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు మరియు ఎక్స్ ఎంపీటీసీ సర్పంచ్ మారడ భాస్కర్ రెడ్డి అక్కుపల్లి ఎంపీటీసీ ప్రతినిధి రాంప్రసాద్ ఎక్స్ అగ్రికల్చర్ బోర్డ్ చైర్మన్ గొర్ల వేణు పెద్దలు డబ్బేరు నాగభూషణం కౌన్సిలర్ సవర సోమేశు గారు శ్రీకాకుళంలో మాజీ మంత్రి గారి బంగ్లా వద్ద మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా పలాస మున్సిపాలిటీలో పలాస నియోజకవర్గంలో పార్టీ పరిస్తితిని ఆరా తీసి విషయాలని తెలుసుకున్నారు పార్టీని బలోపేతం చేయడానికి కష్టపడి పని చేయాలని ఆదేశించారు పార్టీలో కార్యకర్తలకు ఎటువంటి కష్టాలు వచ్చినా కార్యకర్తలకు అండగా ఉండి పార్టీని ముందుకు నడిపించడానికి సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు**

# ఎమ్మెల్యే ను కలిసిన కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యుజే హెచ్ 143 నూతన కమిటీ



కుత్బుల్లాపూర్, నవతరం: కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద టియుడబ్ల్యుజే హెచ్ – 143 కుత్బుల్లాపూర్ నూతన కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణరెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు మాదగారి లతో పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... జర్నలిస్టుల అభ్యున్నతికి, అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని, జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించడంలో జర్నలిస్టు సంఘాలకు తన వంతు మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు.



**టియుడబ్ల్యుజే హెచ్ - 143 కుత్బుల్లాపూర్ నూతన కమిటీ నూతన కార్యవర్గం**

గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణరెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు మాదగారి, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, సహాయ కార్యదర్శి జుట్టు సాయి, సూర్య చందర్, కార్యనిర్వాహక కార్యదర్శి, పెంటయ్య, సందీప్, కార్యవర్గ సభ్యులు శ్రీరామ రాజు, పి శివ, నిరుడి శివ, రవీందర్ లు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శివాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేపాక వెంకట్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల తదితర జర్నలిస్టు పాల్గొన్నారు.

# గల్లీకో బెల్ట్ షాప్.. గుటక వేస్తున్న పేదవాడి బతుకు

**భద్రాద్రి జిల్లాలో విచ్చలవిడిగా అక్రమ మద్యం దందా.. ఇట్టి పక్కనే బెల్టు షాపు**

**కష్టపడి సంపాదించినదంతా బెల్టు నిర్వాహకుల ఖాతాలో జమ**

**మత్తుకు బానిసై గొడవలు పడుతూ మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్న వైనం**

**మద్యం మాఫియా కు సహకరిస్తున్న అధికారుల పై విచారణ జరిపించాలి**







నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. నిబంధనల ప్రకారం కేవలం అనుమతి ఉన్న వైన్ షాపుల్లోనే మద్యం అమ్మాలి, కానీ జిల్లాలోని కిరాణా షాపులు, హోటళ్లు, చివరకు చిన్నపాటి డబ్బా కొట్లు కూడా మద్యం విక్రయ కేంద్రాలుగా మారుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది.

**నిబంధనలకు పాతర - ఎంఆర్పీ ఉల్లంఘన:**

జిల్లాలోని వైన్ షాపుల యజమానులు తమ అమ్మకాలను పెంచుకోవడానికి గ్రామాల్లోని కిరాణా వ్యాపారులకు, హోటల్ నిర్వాహకులకు మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఇలా అనుమతి లేకుండా నడుస్తున్న బెల్ట్ షాపుల్లో ధరల దోపిడీ అడ్డూఅదుపు లేకుండా సాగుతోంది. ప్రతి సీసాపై 20 నుండి 50 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తూ సామాన్యుల జేబులకు చిల్లు పెడుతున్నారు.

**చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలు:**

గ్రామాల్లో మందు అందుబాటులోకి రావడంతో యువత, కూలీలు వ్యసనాలకు బానిసలవుతున్నారు. కష్టపడి సంపాదించిన డబ్బు అంతా మద్యం మత్తులో తగలేస్తుండటంతో పేద కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ముఖ్యంగా మహిళలు గృహ హింసకు గురవుతున్నారు. "ఇంట్లో కనీసం తినడానికి గింజలు లేకపోయినా, వీధి చివర ఉన్న బెల్ట్ షాపులో మందు తాగి వచ్చి గొడవ చేస్తున్నారు" అని పలువురు గ్రామీణ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పాఠశాలలు, గుడుల వద్దే విక్రయాలు:**

కనీస నిబంధనలు పాటించకుండా పాఠశాలలు, ప్రార్థనా మందిరాల సమీపంలోనే ఈ విక్రయాలు జరుగుతున్నాయి. దీనివల్ల విద్యార్థులపై చెడు ప్రభావం పడటమే కాకుండా, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళల్లో ఈ షాపుల వద్ద మందుబాబుల గొడవలతో సామాన్య ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్నారు.

**మౌనముద్రలో యంత్రాంగం:**

గ్రామాల్లో ఇంత బహిరంగంగా అక్రమ వ్యాపారం సాగుతున్నా ఎక్సైజ్ లేదా పోలీస్ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు చేసినప్పుడు కేవలం నామమాత్రపు దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభల్లో బెల్ట్ షాపులు వద్దు అని తీర్మానాలు చేసిన పోలీసులు మరియు ఎక్సైజ్ అధికారులు పర్యవేక్షణ లోపించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తూ బెల్టు నిర్వాహకులు సామాన్యులను దోచుకుంటున్న పట్టించుకునే వారే కరువయ్యారు. జిల్లాలో అశ్వారావుపేట, మణుగూరు, కొత్తగూడెం, భద్రాచలం వంటి ప్రాంతాల్లో ఈమద్యం దుకాణాల సెగ అత్యధికంగా ఉండడంతో కష్టపడి సంపాదించిన డబ్బునంత బెల్ట్ షాపులకి దారపోస్తుండడంతో సామాజిక కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి. గతంలో మద్యం కావాలంటే పక్క ఊరికో,టౌన్కో వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఇంటి పక్కనే దొరుకుతుండడంతో తాగే వారి సంఖ్య పెరిగింది మహిళల భద్రతకు కూడా ముప్పు వాటిల్లుతోందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేట లోనైతే ఈ బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే విషయంలో అంతా తానేనని,తనకు ఎదురులేదని మద్యం తుకానాధారులు ఒకరిపై ఒకరు పోటీ పడడం గమనార్హం.

ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు. సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, మద్యం మాఫియాకు సహకరిస్తున్న అధికారులపై విచారణ జరిపించాలని జిల్లావాసులు డిమాండ్ చేస్తున్నారు.

# చైనా మాంజా (బాబిన్) విక్రేత అరెస్ట్

**పోలీసుల కళ్లుగప్పి**
**దందా నిర్వహిస్తున్న మరికొందరిని అరెస్ట్ చేయాలి**







జగద్గిరిగుట్ట, నవతరం: జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత చైనా మాంజా (బాబిన్) విక్రయిస్తున్న వ్యక్తిని బాలానగర్ ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట ఇందిరానగర్ (ఎ) గాజులరామారం రోడ్డు పక్కన తాళ్లకొక్కుల లక్ష్మణ్ (23) అనే యువకుడు దూల్పేట లో చైనా మాంజా కొనుగోలు చేసి జగద్గిరిగుట్టలో విక్రయిస్తున్నాడు. ఆదివారం వచ్చిన విశ్వసనీయ సమాచారం ప్రకారం లక్ష్మణ్ ను అదుపులోకి తీసుకుని అతని దగ్గర ఉన్న 22 బాబిన్ లు, చైనా మాంజా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని అన్నారు. దూల్ పేట్ నుండి తక్కువ ధరకు బాబిన్ కొనుగోలు చేసి జగద్గిరిగుట్ట పరిసరాల్లో... ఒక్కో బాబిన్ మోనోఫిల్ గోల్డ్ 1200, అల్ట్రా మోనో గోల్డ్ 1500, స్కై కింగ్ 800, హీరో ప్లస్ 600, కే కోబ్రా 500, మోనో గోల్డ్ 1700 రూపాయలకు అడ్డదారిన అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం. పోలీసుల కళ్లుగప్పి నిషేధిత చైనా మాంజా అమ్మకాలు కొనసాగిస్తున్న మరికొందరిని సైతం పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## తెలంగాణలో ఈబీసీల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి వినతి

**ఈబీసీల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వశాఖ అవసరమని ఈబీసీ సంక్షమ సంఘం డిమాండ్**

**అగ్రవర్ణ పేద కుటుంబాలకు కూడా అన్ని సంక్షమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి**

**ఈబీసీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు కోరింపు**

**సీఎం కార్యాలయానికి వినతిపత్రం సమర్పించిన ఈబీసీ సంక్షమ సంఘం నేతలు**

**సామాజిక సమానత్వం దిశగా ఈబీసీలకు ప్రత్యేక గుర్తింపు అవసరమని అభిప్రాయం**

హైదరాబాద్ : తెలంగాణలో ఈబీసీల అభివృద్ధికి ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక మంత్రిత్వశాఖను కూడా ఏర్పాటు చేయాలని ఈబీసీ సంక్షమ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఈబీసీ సంక్షమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం అమలవుతున్న సంక్షమ పథకాలు అగ్రవర్ణ పేద కుటుంబాలకు కూడా వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఈబీసీలకు ప్రత్యేక గుర్తింపు కల్పించకపోతే అభివృద్ధి ఫలాలు వారికి అందకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈబీసీలలోని పేద విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ప్రభుత్వ పరంగా మద్దతు అందాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఉపాధి, విద్య, సంక్షమ రంగాల్లో ఈబీసీలకు న్యాయం జరిగేలా ప్రత్యేక విధానాలు రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న ఈబీసీ వర్గాల సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించేందుకు కమిషన్ ఏర్పాటు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈబీసీల సంక్షమం కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## సంక్రాంతి రద్దీ: చర్లపల్లి-అనకాపల్లి మధ్య మరో 3 ప్రత్యేక రైళ్లు

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షణ మధ్య రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్‌లోని చర్లపల్లి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి మధ్య మూడు కొత్త ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ఆదివారం వెల్లడించింది. రైల్వే శాఖ తెలిపిన వివరాల ప్రకారం... రైలు నంబర్ 07479 అనకాపల్లి-చర్లపల్లి ప్రత్యేక రైలు జనవరి 18న రాత్రి 10:30 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:30 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 07477 చర్లపల్లి-అనకాపల్లి సర్వీసు జనవరి 19న అర్ధరాత్రి 12:40 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదే రోజు రాత్రి 9 గంటలకు అనకాపల్లికి చేరుకుంటుంది. ఇక మూడో రైలు (07478) జనవరి 19న రాత్రి 10:30 గంటలకు అనకాపల్లి నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:30కి చర్లపల్లికి వస్తుంది. ఇప్పటికే సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య 4, హైదరాబాద్-విజయవాడ మధ్య 10 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ ప్రకటించింది. మొత్తం మీద విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, నరసాపురం వంటి ఏపీలోని కీలక ప్రాంతాలకు 170కి పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరో 130 ప్రత్యేక రైళ్లు ఆంధ్రప్రదేశ్ మీదుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణిస్తాయి. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో సికింద్రాబాద్, చర్లపల్లి, లింగంపల్లి స్టేషన్లలో రైల్వే శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. సికింద్రాబాద్‌లో రోజుకు సగటున 2.20 లక్షల మంది ప్రయాణికులు వస్తారని అంచనా. దీంతో అదనపు టీటీఈలు, ఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. 24 గంటల పాటు పనిచేసే సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు.

# అత్యంత అరుదైన ఘనత సాధించిన పవన్‌కళ్యాణ్



పవన్ కళ్యాణ్ బహుముఖ ప్రజ్ఞాశాలి. సినీ రంగంలో నటుడిగా చెరగని ముద్ర వేశారు. నటుడిగా మాత్రమే కాకుండా రచయితగా, దర్శకుడిగా, స్టంట్ కోఆర్డినేటర్ గా, కొరియోగ్రాఫర్ గా, గాయకుడిగా ఇలా పలు విభాగాల్లో తన ప్రతిభను చాటుకున్నారు. అలాగే రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రజా నాయకుడిగా మన్ననలు పొందుతున్నారు.మార్షల్ ఆర్ట్స్ లోనూ ప్రావీణ్యులైన పవన్ కళ్యాణ్, ఓ అరుదైన ఘనతను ఖాతాలో వేసుకున్నారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ అయిన 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొందడం ద్వారా ఒక గొప్ప అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన క్రమశిక్షణతో సాగించిన సాధన, పరిశోధన, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆయన చూపిన నిరంతర, దీర్ఘకాలిక అంకితభావాన్ని గుర్తించిన అంతర్జాతీయ సంస్థలు, పవన్ కళ్యాణ్‌కు పలు ప్రతిష్ఠాత్మక గౌరవాలు అందించాయి. జపాన్ సంప్రదాయ యుద్ధకళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థలలో ఒకటైన 'సోగో బుడో కన్‌రి కై' నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదవ డాన్) పురస్కారం లభించింది. అలాగే, జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సెన్సై'లోని 'టకెడా షింగెన్ క్లాన్‌'లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా ఆయన నిలిచారు. ఇది జపాన్ వెలుపల చాలా అరుదుగా లభించే గౌరవం.



# నారి నారి నడుమ మురారి హిలేరియస్ ట్రైలర్ రిలీజ్

చార్మింగ్ స్టార్ శర్వా పర్ఫెక్ట్ సంక్రాంతి ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారితో అలరించబోతున్నారు. జనవరి 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. సామజవరగమన ఫేమ్ కామెడీ మాస్ట్రో రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం టీజర్, మొదటి రెండు పాటల ద్వారా భారీ అంచనాలను పెంచింది. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. శర్వానంద్ రెండు డిఫరెంట్ టైమ్‌లైన్లలో, రెండు ప్రేమకథల్లో రెండు స్టైలిష్ లుక్స్‌లో కనిపించి తన కామిక్ టైమింగ్, డైనమిక్ షేడ్స్‌తో అదరగొట్టారు. సాక్ష వైద్య తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంటే, సంయుక్త కథకు మరింత స్పైస్ యాడ్ చేసింది. శర్వానంద్ తండ్రిగా నరేష్ మరోసారి తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు సత్య, సునీల్, సుదర్శన్, సంపత్ రాజ్ ల కామెడీ నవ్వుల వర్షం కురిపిస్తుంది. దర్శకుడు రామ్ అబ్బరాజు క్లిన్ అండ్ ఎంగేజింగ్ కామెడీని అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చారు.

# సరికొత్త వినోదాన్ని అందించే అనగనగా ఒక రాజు

**: మీనాక్ష చౌదరి**

ఈ సంక్రాంతికి వినోదాల విందుని అందించడానికి 'అనగనగా ఒక రాజు' చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి కథనాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో మీనాక్ష చౌదరి కథనాయిక. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. అసలుసిసలైన పండగ సినిమాగా 2026, జనవరి 14న థియేటర్లలో అడుగు పెట్టనుంది. భారీ అంచనాల నడుమ విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో తాజాగా కథనాయిక మీనాక్ష చౌదరి, మీడియాతో ముచ్చటించి సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. గుంటూరు కారం, సంక్రాంతికి వస్తున్నాం, అనగనగా ఒక రాజు ఇలా వరుసగా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రావడం ఎలా ఉంది? చాలా చాలా సంతోషంగా ఉంది. గతేడాది 'సంక్రాంతికి వస్తున్నాం'తో మరిచిపోలేని సంక్రాంతి విజయాన్ని అందుకున్నాను. ఇప్పుడు 'అనగనగా ఒక రాజు'తో మరోసారి ప్రేక్షకుల మనసు దోచుకుంటాననే నమ్మకం ఉంది.

**మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఈ సినిమాలో నా పాత్ర పేరు చారులత. ఇంట్లో యువరాణిలా పెరుగుతుంది. నన్ను పూర్తి కామెడీ పాత్రలో చూడబోతున్నారు.

**నవీన్ గారితో కలిసి పని చేయడం ఎలా ఉంది?**

నవీన్ గారితో వర్క్ చేయడం అనేది.. సినిమా టీచింగ్ స్కూల్ లా ఉంది. సంక్రాంతికి వస్తున్నాంలో కామెడీ ఒకలా ఉంటే, నవీన్ కామెడీ మరోలా ఉంటుంది. పైగా సంక్రాంతికి వస్తున్నాం సినిమా కామెడీగా ఉన్నా.. నా పాత్ర కాస్త సీరియస్ గా ఉంటుంది. కానీ, ఇందులో పూర్తిగా కామెడీగా ఉంటుంది.

**చారులత పాత్ర**
**మీ కెరీర్ కి ఎంత ఉపయోగపడుతుంది.**

ఇలా పూర్తిస్థాయి కామెడీ పాత్ర చేయడం ఇదే తొలిసారి. ఈ సినిమా వల్ల నటిగా నేను మరింత ఓపెన్ అయ్యాను.

**ఇందులో మాస్ డ్యాన్స్ నెంబర్ చేశారు కదా.. ఎలా ఉంది?**

భీమవరం బాల్మా, రాజు గారి పెళ్ళిరో లాంటి క్యూట్ మాస్ డ్యాన్స్ నెంబర్స్ ఈ సినిమాలో ఉన్నాయి. సాధారణ ంగా నేను డ్యాన్స్ చేయడానికి సిగ్గుపడుతుంటాను. కానీ, ఈ సినిమాలో అలాంటి ఇబ్బంది కలగలేదు.

**దర్శకుడు మారి గురించి?**

నూతన దర్శకుడు అయినప్పటికీ, ఆయనకు ఫుల్ క్లారిటీ ఉంది. ప్రతిభగల దర్శకుడు. ఓపిక ఎక్కువ.



**సితార సంస్థలో ఇది మీకు మూడో సినిమా.. సితారలో వరుస సినిమాలు చేయడం ఎలా ఉంది?**

సితార సంస్థ నాకు కుటుంబం లాంటిదని భావిస్తాను. సితార యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ముందు ఉంటుంది. ఆ సంస్థ నుంచి నాకు వరుస ఆసక్తికర సినిమాలు రావడం అదృష్టంగా భావిస్తున్నాను.









Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com